News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :130 | ఖమ్మం | బుధవారం, జూన్ 25, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# బనకచర్లపై చర్చిద్దాం రా...

2016లో బనకచర్లకు పునాది వేసింది కేసీఆరే..

## స్పీకర్‌కు లేఖ రాయండి

**ప్రాజెక్టుల అసంపూర్తికి మీరు కారణం కాదా కేసీఆర్?**
ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలు, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, ఎస్ఎల్‌బీసీ, సీతారామ, దేవాదుల, ప్రాణహిత-చేవెళ్ల... ఇలా ఏ ప్రాజెక్టు చూసినా ఆగిపోయింది. ప్రాణహిత-చేవెళ్ల పేరు, అంచనాలు మార్చి.. రూ.లక్ష కోట్లు కొల్లగొట్టిన కాళేశ్వరం.. కట్టిన మూడేళ్లకే కూలేశ్వరం అయింది. దీనికి కారణం మీ అవినీతి కాదా? వివిధ ప్రాజెక్టులకు కాంట్రాక్టర్లకు రూ.2 లక్షల కోట్ల బిల్లులు చెల్లించారు. మరి రూ.వేయి కోట్లతో పూర్తి కావాల్సిన కల్వకుర్తి ఎందుకు ఆగింది? రూ.300 కోట్లతో పూర్తవ్వాల్సిన భీమా, రూ.200 కోట్లతో చేయాల్సిన నెట్టెంపాడు ఎందుకు కాలేదు? ఇవన్నీ ఆగిపోవడానికి మీరు కారణం కాదా కేసీఆర్?
**సీఎం రేవంత్‌రెడ్డి**

కృష్ణా, గోదావరి నదీజలాల విషయంలో తెలంగాణకు శాశ్వత మరణశాసనం రాసిందే కేసీఆర్ అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేసిన సంతకాలు, పూర్తి ఆధారాలతో సహా అసెంబ్లీకి వస్తానని, తెలంగాణకు ద్రోహం చేసిందెవరో శాసనసభలోనే తేల్చుకుందామంటూ ఆయన సవాల్ విసిరారు. సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద మంగళవారం నిర్వహించిన రైతుభరోసా విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి కార్యక్రమానికి హాజరైన రైతులను ఉద్దేశించి ఆయన ఉద్వేగంగా ప్రసంగించారు. "తర్వాత మన ఛాలెంజ్ రాజీవ్ యువ వికాసమే.

- ఆధారాలతో సహా శాసనసభకు వస్తా
- గోదావరి జలాలపై ఒకరోజు.. కృష్ణాపై రెండోరోజు మాట్లాడదాం
- రాష్ట్రానికి ద్రోహం చేసిందెవరో తేల్చుదాం
- కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్
- తెలంగాణకు శాశ్వత మరణశాసనం రాసిందే మీరంటూ ధ్వజం
- అండగా ఉండండి.. ఆశీర్వదించండని రైతులకు వినతి
- రైతు భరోసా విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి ఉద్వేగ ప్రసంగం

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కచ్చితంగా గెలవాల్సిందే..
# పీఏసీ మీటింగ్‌లో మీనాక్షి నటరాజన్

పీఏసీ మీటింగ్ లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన సన్నాహాలను అడిగి తెలుసుకున్నారు తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్. మంగళవారం (జూన్ 24) గాంధీ భవన్ లో జరిగిన సమావేశంలో.. ఉప ఎన్నికపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ ఉప ఎన్నికలో కచ్చితంగా గెలవాల్సిందేనని ఆమె సూచించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల కోసం గ్రేటర్ పరిధిలోని నాయకులందర్నీ సమన్వయం చేయాల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు బాధ్యతలు అప్పగించారు.
జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ కు ఎవరిని నియమిస్తున్నారని వివరాలు 2లో..



## ఒకరిని పరామర్శించేందుకు వచ్చి...
# ముగ్గురిని చంపేశారు

జగన్ పై శ్రీకృష్ణదేవరాయలు ఫైర్

- మాజీ స్పీకర్ కోడెల విగ్రహావిష్కరణలో టీడీపీ నేతల వ్యాఖ్యలు
- బెట్టింగ్ రాయుడి కుటుంబాన్ని పరామర్శించడం సిగ్గుచేటన్న కన్నా
- పరామర్శ పేరుతో జగన్ అలజడి సృష్టించారన్న కృష్ణదేవరాయలు

వివరాలు 2లో..



## పాలన బాగుంది.. కానీ కార్యకర్తలు
# అసంతృప్తితో ఉన్నారు



- తెలంగాణ కాంగ్రెస్ పీఏసీ భేటీలో జగ్గారెడ్డి వ్యాఖ్యలు
- కాంగ్రెస్ పాలన బీఆర్ఎస్ కంటే మెరుగ్గా ఉందన్న జగ్గారెడ్డి
- సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని వ్యాఖ్య
- కాంగ్రెస్ కార్యకర్తలు అసంతృప్తిగా ఉన్నారని వెల్లడి
- కార్యకర్తలకు ఆర్థిక సాయం, గుర్తింపు ఇవ్వాలని సూచన
- జగ్గారెడ్డి సూచనలపై సీఎం సానుకూల స్పందన

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతంగా పనిచేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. అయితే, ఇదే సమయంలో పార్టీ కార్యకర్తలు మాత్రం కొంత అసంతృప్తితో ఉన్నారని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం జరిగిన తెలంగాణ కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ (పీఏసీ) సమావేశంలో

వివరాలు 2లో..

# వైసీపీ అధినేత జగన్‌పై మరో కేసు నమోదు



- గుంటూరు మిర్చి యార్డు పర్యటన వివాదం
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి, అనుమతి లేకుండా ప్రసంగించారని ఆరోపణ వివరాలు 2లో..
- జగన్‌తో పాటు అంబటి, మరికొందరు వైసీపీ నేతలపైనా కేసు
- 41ఏ నోటీసులు జారీ చేసిన నల్లపాడు పోలీసులు

ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ పై మరో పోలీసు కేసు నమోదైంది. ఈ ఏడాది ఫిబ్రవరి 19న గుంటూరు మిర్చి యార్డులో ఆయన జరిపిన పర్యటనకు సంబంధించి ఈ కేసు దాఖలైంది. అప్పట్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) అమలులో ఉండగా, నిబంధనలు ఉల్లంఘించారన్న ఆరోపణలపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు.

# 18 నెలల పాలన.. గోల్డెన్ పీరియడ్

- పునర్విభజన జరిగి సీట్లు పెరుగుతాయి..
- రిజర్వేషన్లతో మహిళలకు మరిన్ని సీట్లు
- సర్కారు సాధించినవి ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పీసీసీ, పీఏసీ సమావేశాల్లో రేవంత్‌రెడ్డి



రాష్ట్రంలో గత 18 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన గోల్డెన్ పీరియడ్ అని, రాబోయే రోజుల్లో అనేక అవకాశాలతో పాటు.. సవాళ్లు రాబోతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో మంగళవారం జరిగిన పీసీసీ నూతన కార్యవర్గ బాధ్యతల స్వీకరణ, రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశాల్లో ఆయన ప్రసంగించారు. పీసీసీ సమావేశం బహిరంగంగా, పీఏసీ భేటీ అంతర్గతంగా నిర్వహించారు. పార్టీ వర్గాల సమాచారం మేరకు ఈ రెండు సమావేశాల్లో సీఎం ప్రసంగం వివరాలిలా ఉన్నాయి. "దేశంలో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోంది. సీట్లు పెరగబోతున్నాయి. మహిళా రిజర్వేషన్లతో వారికి మరిన్ని అవకాశాలు రానున్నాయి. జమిలి ఎన్నికలు తెస్తామంటున్నారు. ఇవన్నీ రాజకీయ అవకాశాలతో పాటు సవాళ్లనూ తీసుకొస్తాయి. అందుకు పార్టీ నాయకులంతా సిద్ధంగా ఉండాలి. ఆ సమయానికి సన్నద్ధంగా లేకపోతే బీఫాం మీ వద్దకు రాదు. ప్రసార సాధనాల్లో కొన్ని సహకరించవచ్చు.. మరికొన్ని సహకరించకపోవచ్చు.

వివరాలు 2లో..

# సింగయ్య మృతి కేసులో జగన్ కు నోటీసులు



- ఇటీవల పల్నాడు జిల్లా రెంటపాళ్లలో పర్యటించిన జగన్
- సింగయ్య అనే వ్యక్తి మృతి
- జగన్ ను ఏ2గా చేర్చిన నిందితులు
- వైసీపీ ఆఫీసులో నోటీసులు అందించిన పోలీసులు

వివరాలు 2లో..

# ఆ విమానం బ్లాక్ బాక్స్ ను విదేశాలకు పంపలేదు



- అహ్మదాబాద్ విమాన ప్రమాద బ్లాక్ బాక్స్‌పై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు క్లారిటీ
- బ్లాక్ బాక్స్ విదేశాలకు పంపారన్నది కేవలం ఊహాగానాలేనని వెల్లడి
- భారత్‌లోనే ఏఏఐబీ ఆధ్వర్యంలో బ్లాక్ బాక్స్ విశ్లేషణ జరుగుతోందని స్పష్టం
- ప్రమాద కారణాలపై దర్యాప్తునకు ఇప్పటికే ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు

వివరాలు 2లో..

# బనకచర్లపై చర్చిద్దాం రా..

- మొదటి పేజి తరువాయి

యువతను ఆదుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకొని వస్తాం. పదేళ్లు అధికారంలో ఉంటాం. మిమ్మల్నందరినీ గుండెల్లో పెట్టుకొని చూసుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీ, సోనియమ్మ తీసుకుంటారు" అని రేవంత్‌రెడ్డి విన్నవించారు.

**మా మొదటి ప్రాధాన్యం రైతులే**

"రైతుభరోసాలో భాగంగా రూ.9వేల కోట్లను 9 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో జమచేశాం. ఈ సంతోష సమయంలో సచివాలయం సాక్షిగా ఇక్కడ... రాష్ట్రవ్యాప్తంగా 70 లక్షల రైతు కుటుంబాల సభ్యులు సంబరాలు చేసుకుంటున్నారు.

మా మొదటి ప్రాధాన్యం రైతులు.. ఆ తర్వాత మా ఆడబిడ్డలు, తెలంగాణ ఉద్యమకారులు, విద్యార్థులు. అందుకే ప్రజాప్రభుత్వం ఏర్పడిన మొదటి మూడు నెలల్లోనే రూ.7,625 కోట్లను ఒకే విడతలో రైతుల ఖాతాల్లో వేశాం. మొదటి సంవత్సరంలోనే 25,35,964 మంది రైతుల ఖాతాల్లో రూ.20,617 కోట్లను వేశాం. ఆనాటి సీఎం శాసనసభ సాక్షిగా "వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లే... రైతులు పండించిన వడ్లను కొనబోం.. అది మా బాధ్యత కాదు" అని చెప్పారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే... 'మీరు వరి పండించండి. చివరి గింజ వరకూ కొంటాం. సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇస్తాం' అని భరోసా ఇచ్చాం. మా మాటపై విశ్వాసముంచిన రైతులు 2.80 కోట్ల టన్నుల వరి ఉత్పత్తితో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచారు.

హైదరాబాద్‌లోని సచివాలయం ఎదురుగా మంగళవారం నిర్వహించిన రైతుభరోసా విజయోత్సవ సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. వేదికపై పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్, బట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీతక్క వాకిటి శ్రీహరి

**మీరెలా ఐశ్వర్యవంతులయ్యారు?**

రూ.16 వేల కోట్ల మిగులుతో ఉన్నప్పుడు తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్... పదేళ్లలోనే రూ.8.29 లక్షల కోట్ల అప్పులు చేసి మాకు అప్పగించారు. రైతులకు నీళ్లిస్తున్నామంటూ కాళేశ్వరం పేరిట రూ.లక్ష కోట్లు కొల్లగొట్టారు.నేనీ వేదికపై నుంచి అడగదలచుకున్నా... తెలంగాణ రాకముందు మీ ఆర్థిక పరిస్థితి ఏమిటి? హరీశ్‌రావుకు మొయినాబాద్‌లో, కేటీఆర్‌కు జన్వాడలో, కేసీఆర్‌కు ఎర్రవల్లిలో ఫామ్‌హౌస్‌లు ఎట్లా వచ్చాయి? ఛానళ్లు, పేపర్లకు రూ.వేల కోట్ల పెట్టుబడులు ఎలా వచ్చాయి? మీరెలా ఐశ్వర్యవంతులయ్యారు? మరి దేశంలోనే ధనిక రాష్ట్రమైన తెలంగాణ ఎందుకు దివాలా తీసింది?

**ఆలోచన చేయండి.. బేరీజు వేయండి**

అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 60 వేల మంది నిరుద్యోగులకు నియామకాలిచ్చిన ప్రభుత్వం మాది. రైతు రుణమాఫీ, రైతుభరోసా, గిట్టుబాటు ధర, సన్నాలకు బోనస్, ఉచిత కరెంటు, స్ప్రింక్లర్లు, డ్రిప్‌లు, గిరి వికాసంలో సోలార్ పంప్‌సెట్లు, పంట కొనుగోలు... ఇలా దేనిపై చర్చ పెడతారో చెప్పండి కేసీఆర్? మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, పెట్రోల్ బంక్‌లు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, విద్యుత్ బస్సుల వంటి వాటితో ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే సంక ల్పంతో ముందుకెళ్తున్నాం. ఈ వేదిక నుంచి నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలకు విన్నవిస్తున్నా... ఆలోచన చేయం డి.. బేరీజు వేయండి. పదేళ్ల వారి పాలన ఎలా ఉందో.. 18 నెలల మా ప్రజాపాలన ఎలా ఉందో చర్చ పెట్టండి.

**చంద్రబాబును కాదనుకొని... ప్రజాప్రభుత్వం తెచ్చా...**

రేవంత్‌రెడ్డి వచ్చాక గోదావరి–బనకచర్లతో చంద్రబాబుకు నీళ్లిస్తున్నారని కేసీఆర్ దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నారు. చంద్రబాబుతో ఉండాలనుకుంటే అక్కడే ఉండేవాడిని కదా? ఆనాడు సోనియమ్మను నమ్మించి, కాళ్లకు దండం పెట్టి, కాంగ్రెస్‌తోనే ఉంటానని అబద్ధాలు చెప్పి, మోసం చేసిన చరిత్ర మీది. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు అండగా నిలబడాలని, నేను చంద్రబాబును కాదనుకొని, కాంగ్రెస్‌లో చేరి, ప్రజాప్రభుత్వం తేవడానికి ప్రజలందరితో కలిసి నడిచా.

మీ హయాంలోనే కదా.. ఏపీలో ప్రాజెక్టులు మొదలుపెట్టింది!

ఇవాళ నేను చంద్రశేఖర్‌రావును సూటిగా అడుగుతున్నా.. చిత్తశుద్ధి ఉంటే గోదావరి జలాలపై శాసనసభలో చర్చపెడతాం. ప్రతిపక్షనేతగా స్పీకర్‌కు లేఖ రాయండి. మీరు చెప్పిన తేదీన అసెంబ్లీ పెట్టించే బాధ్యత మా శ్రీధర్‌బాబు తీసుకుంటారు. గోదావరి జలాల్లో తెలంగాణకు అన్యాయం చేసిందెవరు? ప్రాణహిత–చేవెళ్లను తరలించి రూ.లక్ష కోట్లు దోచుకున్నదెవరు? గోదావరి జలాల్లో 3,000 టీఎంసీలు సముద్రంలోకి పోతున్నాయని, రాయలసీమకు తరలించాలని 2016లో చెప్పిందెవరు? మీరు చెప్పిన తర్వాతే.. ఉమాభారతి ఆదేశాల మేరకు చంద్రబాబు 2016లో జీవో ఇచ్చిన మాట నిజం కాదా? వాప్కోస్ సంస్థ 400 టీఎంసీలు నీళ్లు బనకచర్లకు తరలించడానికి రిపోర్ట్ ఇవ్వడం వాస్తవం కాదా? మీ వంది మాగధులతో, అల్లుడితో మాట్లాడించడం కాదు... నేను సిద్ధంగా ఉన్నా. అసెంబ్లీలో ఎదురెదురుగా మాట్లాడుదాం. ఎవరు తెలంగాణకు అన్యాయం చేశారో చర్చించడానికి సిద్ధంగా ఉన్నారా? ఒక రోజు గోదావరిపై... రెండోరోజు కృష్ణా జలాలపై చర్చిద్దాం. తెలంగాణ విడిపోయినప్పుడు ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు చాలని సంతకాలు పెట్టి, తెలంగాణకు శాశ్వతంగా మరణశాసనం చేసింది మీరు కాదా? సంతకాలు, ఆధారాలతో సహా అసెంబ్లీకి వస్తా. మీరు అధికారంలో ఉన్నప్పుడే ఏపీలో ముచ్చుమర్రి పనులు మొదలవలేదా? మీరున్నప్పుడే జగన్‌మోహన్‌రెడ్డి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌కు టెండర్లు పిలవలేదా? పోతిరెడ్డిపాడు నుంచి రోజుకు 10 టీఎంసీల నీటిని తరలించుకుపోవడానికి ప్రణాళికలు రూపొందించి అమలు చేసింది... మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే కదా..? మీ తప్పులను కప్పిపుచ్చడానికే మీ అల్లుడు నన్ను తిడుతున్నారు. తెలంగాణలో భారాస చచ్చిన పాము. గోదావరి జలాల సెంటిమెంట్‌తో మంటలు పెట్టి పార్టీని మళ్లీ బతికించాలని ప్రయత్నిస్తున్నారు. ఏపీకి అనుమతిస్తే సుప్రీంకోర్టులోనే కలుసుకుందామంటూ నేను, మా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి గట్టిగా చెప్పివచ్చాం. మా చిత్తశుద్ధిని మీరా ప్రశ్నించేది" అంటూ సీఎం నిప్పులు చెరిగారు.

**కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం: భట్టి విక్రమార్క**

కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, వ్యవసాయమంటేనే కాంగ్రెస్ అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టంచేశారు.రైతుభరోసా విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ... "భారతదేశ చరిత్రలో రైతుభరోసా కింద తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లను 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో వేయడం ఇదే ప్రథమం. హరితవిప్లవం, బహుళార్థ సాధక ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్ పథకాలు, పంటలకు గిట్టుబాటు ధరలు, రైతులకు రుణాలివ్వాలంటూ బ్యాంకులకు నిబంధనల విధింపు వంటివన్నీ కాంగ్రెస్ పార్టీ ఘనతే. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీని చేశాం. కౌలు రైతులకు, భూమిలేని కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏటా రూ.12 వేలు ఇస్తున్నాం" అని తెలిపారు.

**సాధ్యంచేసి చూపించాం: తుమ్మల**

రైతు సంక్షేమానికి రూ.లక్ష కోట్లు ఖర్చు చేశామంటూ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. "సంక్షోభం నుంచి సంక్షేమాన్ని, విధ్వంసం నుంచి వికాసాన్ని కేవలం ఏడాదిన్నర పాలనలో సాధ్యంచేసి చూపించాం. సాగునీటి ప్రాజెక్టుల కోసం అవసరమైనన్ని నిధులు కేటాయిస్తున్నాం. తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేసి కాంగ్రెస్ అంటే కోతల ప్రభుత్వమంటూ విమర్శించిన వారి నోళ్లను మూయించాం. రైతుల ప్రయోజనార్థం వివిధ పథకాలు రూపొందిస్తుంటే ప్రతిపక్ష పార్టీ నేతలు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారు" అని మండిపడ్డారు.

# 18 నెలల పాలన.. గోల్డెన్ పీరియడ్

- మొదటి పేజి తరువాయి

గత పదేళ్ల భారాస పాలనతో 18 నెలల కాంగ్రెస్ పాలనను పోల్చాలని, గ్రామాల్లో చర్చలు పెట్టాలని సవాల్ చేయండి. లెక్కలతోనే మనం జవాబు ఇద్దాం. విద్య, వైద్యం, రుణమాఫీ, రైతుభరోసా, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి లెక్కలన్నీ చెప్పి.. ప్రజలను ఒప్పించి పార్టీ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళదాం.

**ఇన్‌ఛార్జి మంత్రులు విభేదాలను చక్కదిద్దాలి**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం పార్టీని సిద్ధం చేయాలి. ఈ ఉపఎన్నికలో తానే అభ్యర్థిని అని కొందరు ప్రకటించుకోవడం సరికాదు. పార్టీ అభ్యర్థిని నిర్ణయించిన తరువాత బాధ్యతగా తీసుకుని గెలిపించుకుందాం. పదవులు రాలేదని కొందరు గాంధీభవన్‌కు గొర్రెలతో వచ్చి ధర్నాలు చేయడమేంటి? ఏమైనా సమస్యలుంటే జిల్లా ఇన్‌ఛార్జి మంత్రికి లేదా నాకు, పీసీసీ అధ్యక్షుడికి చెప్పుకొనే అవకాశం అందరికీ ఉంటుంది. అలా కాకుండా గాంధీభవన్‌కు వచ్చి ధర్నాలు చేయడం సరికాదు. ఇలాంటివి జరగకుండా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులు ముందే చొరవ చూపి పార్టీలో అంతర్గత విభేదాలను సరిదిద్దాలి. పోలింగ్ కేంద్రం స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకూ పార్టీ కమిటీలన్నిటినీ వెంటనే ఏర్పాటు చేయాలి. బూత్ స్థాయిలో పార్టీ బలంగా ఉంటే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లగలుగుతాం. పార్టీ నిర్మాణంపై పీసీసీ దృష్టి సారించాలి. పార్టీ కమిటీల్లో ఉన్న నాయకులు క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే పదవులు వస్తాయి. పార్టీ కష్టకాలంలో పనిచేసిన వారికి పదవులిచ్చాం. మార్కెట్ కమిటీలు, దేవాలయాల కమిటీల వంటి నామినేటెడ్ పోస్టుల భర్తీకి అర్హులైన నాయకుల పేర్లను జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు ప్రతిపాదించాలి. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. అనేక సామాజికాంశాలను కూడా పరిష్కరించింది.. వీటిని ప్రజలకు చెప్పడానికి నేను గ్రామాల్లోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాను.

**ఎదగడానికి పార్టీ పదవులే కీలకం**

ఏ రాజకీయ నాయకులైనా గ్రామస్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి వరకూ ఎదగడానికి పార్టీ వేదికలే ఉపయోగపడతాయి. వేల మంది పీసీసీ రాష్ట్ర నూతన కార్యవర్గ పదవులకు పోటీపడ్డారు. అందులో నుంచి కొందరిని ఎంపిక చేసి అవకాశమిచ్చారంటే.. వారు పార్టీని ముందుకు నడిపించడంలో, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చురుగ్గా పనిచేస్తారని గుర్తించడం వల్లేనని తెలుసుకోవాలి. పీసీసీ పదవులు దక్కినవారిలో బాగా పనిచేసే వారికి.. 2029లో ఏర్పడే ప్రభుత్వంలో అవకాశాలు వస్తాయి. నేను 2018లో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, 2023లో సీఎంగా బాధ్యతలు చేపట్టానంటే పార్టీ బాధ్యత నుంచే నాకు పదోన్నతి వచ్చింది. జిల్లా పార్టీ అధ్యక్షులుగా రాణించినవారు అనేకమంది ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా ఎదిగారు. గతంలో కొందరు నేతలకు పార్టీ రాష్ట్ర అనుబంధ సంస్థల బాధ్యతలు ఇస్తామంటే అవి తమ హోదాకు తక్కువ అని, వాటిని తీసుకోం అని తిరస్కరించారు. ఆ రోజు వాటిని తీసుకుని పార్టీ కోసం పనిచేయడానికి ముందుకు వచ్చిన వారిలో 65 మందికి.. ఇప్పుడు కార్పొరేషన్ ఛైర్మన్లుగా, ఎంపీలుగా, ఎమ్మెల్సీలుగా పదవులు దక్కాయి. నిర్మలా జగ్గారెడ్డి కష్టపడినందునే పార్టీ ఆమెకు కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పదవి ఇచ్చింది. పీసీసీ కార్యవర్గ పదవీ కాలం మూడేళ్లు మాత్రమే. 2029లో అసెంబ్లీ ఎన్నికలు వస్తాయి. అప్పటిలోగా పనిచేయని వారిని బాధ్యతల నుంచి పీసీసీ అధ్యక్షుడు పక్కన పెడతారు.

**ఆనవాయితీగా మళ్లీ మనదే గెలుపు**

కార్యకర్తలు పోటీచేసే స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. వారిని గెలిపించుకునే వారికి రాష్ట్రస్థాయి పదవులు వస్తాయి. అప్పుడే పార్టీ బలోపేతమై రెండోసారి అధికారంలోకి వస్తుంది. గతంలో అన్ని పార్టీలు వరుసగా రెండేసిసార్లు అధికారంలోకి వచ్చాయి. కాంగ్రెస్ కూడా ఇదే ఆనవాయితీతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ గెలుస్తుంది.

పబ్లిక్ సర్వీసు కమిషన్‌ను గత భారాస ప్రభుత్వం దళారుల అడ్డాగా మార్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 60 వేల ఉద్యోగాలిచ్చాం. పేదవాడికి విద్యను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. విద్యార్థుల డైట్ ఛార్జీలు పెంచాం. గత 18 నెలల్లో రూ.1.04 లక్షల కోట్లు రైతుల కోసం ఖర్చుపెట్టిన ప్రభుత్వం మనది. ప్రతి విషయంలో కాంగ్రెస్ ఆదర్శంగా నిలిచి ముందుకెళుతోంది. కులగణన సర్వే నిర్వహించి దేశమంతా జరిగేలా కేంద్రప్రభుత్వం మెడలు వంచాం. ఎస్సీ వర్గీకరణను అమల్లోకి తెచ్చాం. రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చి అభివృద్ధిపథంలో నడిపిస్తున్నాం" అని వివరించారు. పీసీసీ నూతన ఉపాధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన వారికి నియామక పత్రాలను సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అందజేశారు. ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్, ఇతర సీనియర్ నేతలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఒకరిని పరామర్శించేందుకు వచ్చి... ముగ్గురిని చంపేశారు

వైసీపీ అధినేత జగన్ ఇటీవల పల్నాడు జిల్లాలో చేపట్టిన పరామర్శ యాత్ర తీవ్ర వివాదాస్పదంగా మా రింది. ఈ పర్యటన సందర్భంగా జరిగిన ఘటనల్లో ముగ్గురు వ్యక్తులు మరణించడంపై తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పరామర్శ పేరుతో జగన్ అరాచకాన్ని సృష్టించారని వారు ఆరోపించారు.మంగళవారం పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం కొత్తూరులో టీడీపీ సీనియర్ నేత, దివంగత మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్ రావు విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు.సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో ఒక బెట్టింగ్ రాయుడి కుటుంబాన్ని పరామర్శించడానికి వైఎస్ జగన్ వెళ్లడం సిగ్గుచేటని కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. పరామర్శ పేరుతో వచ్చి, జగన్ అరాచకం సృష్టించారని ఆయన మండిపడ్డారు. వైసీపీ ఉప సర్పంచ్ నాగ మల్లేశ్వరరావు ఆత్మహత్యకు కూడా జగనే కారణమని కన్నా ఆరోపించారు. తాజాగా ఆయన పర్యటన వల్ల ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారని, వారి కుటుంబాలకు జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

నరసరావుపేట టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు మాట్లాడుతూ,

రెంటపాళ్లలో పరామర్శ పేరుతో వైఎస్ జగన్ సత్తెనపల్లిలో అలజడి సృష్టించారని ఆరోపించారు. జగన్ భారీ కాన్వాయ్‌తో అట్టహాసంగా చేసిన ర్యాలీ కారణంగా ట్రాఫిక్ నిలిచిపోయి, అంబులెన్స్‌కు దారి దొరక్క ఒకరు మరణించారని తెలిపారు. మరో ఇద్దరు కూడా ఇదే పర్యటన వల్ల చనిపోయారని ఆయన వివరించారు. ఒకరిని పరామర్శించడానికి వచ్చి, ముగ్గురి మరణానికి కారణమయ్యారని జగన్‌పై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వారు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

## పాలన బాగుంది.. కానీ కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారు

- మొదటి పేజి తరువాయి

జగ్గారెడ్డి ఈ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిపాలన గత బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే చాలా గొప్పగా ఉందని జగ్గారెడ్డి కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులందరూ ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. అయితే, వారి కృషి ఫలించాలంటే క్షేత్రస్థాయిలో పార్టీకి మూలస్తంభాలైన కార్యకర్తలను సంతృప్తి పరచాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు. కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, వారికి తగిన ఆర్థిక సహాయం అందించాలని, పార్టీ కార్యక్రమాల్లో సరైన గుర్తింపు ఇవ్వాలని జగ్గారెడ్డి పీసీసీకి సూచించారు. కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారానే పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం సాధించాలంటే కార్యకర్తల ఆర్థిక, మానసిక మద్దతు చాలా కీలకమని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. వారిని సంతృప్తి పరిచే చర్యలు తక్షణమే చేపట్టాలని కోరారు. జగ్గారెడ్డి సూచనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కచ్చితంగా గెలవాల్సిందే.. పీఏసీ మీటింగ్‌లో మీనాక్షి నటరాజన్

- మొదటి పేజి తరువాయి

అడిగిన ప్రశ్నకు.. ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదని సీఎం రేవంత్ చెప్పారు. ఈ సందర్భంగా అభ్యర్థి ఎంపికపై ఎవరూ మాట్లాడకూడదని ఆదేశించారు. పార్టీ నిర్ణయించి అభ్యర్థిని ప్రకటించే వరకు ఎవరూ కామెంట్స్ చేయొద్దని సూచించారు.

పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదని హెచ్చరించారు సీఎం రేవంత్. ఈ సందర్భంగా తమ సేవలను ఉపయోగించుకోవాలని పలువురు సీనియర్లు తెలిపారు. అయితే పదవులు వచ్చిన వాళ్ళు రాష్ట్రమంతా తిరిగి పార్టీని బలోపేతం చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు సీఎం.పీఏసీ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై హాట్ హాట్ గా చర్చ జరిగింది. వీలైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మంత్రులు కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు లేకపోవడంతో తమపై ఒత్తిడి పెరుగుతుందని చెప్పారు. ప్రతి చిన్న పనికి మంత్రుల వద్దకు రావడంతో పని భారం పెరుగుతుందని తెలిపారు. వీలైనంత త్వరలో స్థానిక ఎన్నికలు నిర్వహిద్దామని.. పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బాధ్యతలు మంత్రులు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు.

## వైసీపీ అధినేత జగన్‌పై మరో కేసు నమోదు

- మొదటి పేజి తరువాయి

పూర్తి వివరాల్లోకి వెళితే... ఫిబ్రవరి 19న మిర్చి రైతులను పరామర్శించేందుకు జగన్ గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లారు. అయితే, ఆ సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉందని, వైసీపీ నేతలు ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా యార్డుకు వచ్చి హడావుడి చేశారని ఆరోపణలున్నాయి. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నడిచే ప్రభుత్వ ప్రాంగణమైన మిర్చి యార్డులో జగన్ రాజకీయ ప్రసంగాలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటన నేపథ్యంలో జగన్‌తో పాటు మాజీ మంత్రి అంబటి రాంబాబు, వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, కావటి మనోహర్‌నాయుడు, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి తదితరులపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. వీరందరికీ ఇప్పటికే సెక్షన్ 41ఏ కింద నోటీసులు జారీ చేశారు. పోలీసులు పిలిచినప్పుడు నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో సూచించారు.కాగా, పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటన సందర్భంగా సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటనలోనూ జగన్‌పై కేసు నమోదైన విషయం విదితమే. తాజాగా గుంటూరు మిర్చి యార్డు ఘటనతో ఆయనపై మరో కేసు నమోదైనట్లయింది.

## సింగయ్య మృతి కేసులో జగన్ కు నోటీసులు

ఇటీవల వైసీపీ అధినేత జగన్ పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటన సందర్భంగా సింగయ్య అనే వ్యక్తి మృతి చెందడం తీవ్ర కలకలం రేపింది. జగన్ వాహనం కింద పడి సింగయ్య మృతి చెందినట్టు వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఈ వీడియోల ఆధారంగానే పోలీసులు ఈ కేసులో సెక్షన్లు మార్చి వైసీపీ అధినేత జగన్ ను కూడా నిందితుడిగా చేర్చారు. ఈ కేసులో జగన్ ను ఏ2గా పేర్కొన్న పోలీసులు... తాజాగా ఆయనకు నోట ీసులు జారీ చేశారు. ఈ మేరకు పోలీసులు నోటీసులతో తాడేపల్లిలోని వైసీపీ ప్రధాన కార్యలయానికి వెళ్లారు. అక్కడ వైసీపీ కార్యాలయ సెక్రటరీ లేళ్ల అప్పిరెడ్డికి నోటీసులు అందించారు. అంతేకాదు, సింగయ్య మృతికి కారణమైనదిగా భావిస్తున్న ఫార్చ్యూనర్ (%ూ్రా 40 ఱ౦% 2349) వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు.

## ఆ విమానం బ్లాక్ బాక్స్ ను విదేశాలకు పంపలేదు

అహ్మదాబాద్‌లో ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదా నికి సంబంధించిన బ్లాక్ బాక్స్‌ను విశ్లేషణ కోసం విదేశాలకు పంపారం టూ వస్తున్న వార్తలను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఖండించారు. బ్లాక్ బాక్స్ భారత్‌లోనే ఉందని, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) దానిని పరిశీలిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఫిక్కీ, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహించిన 'హెలికాప్టర్స్ అండ్ స్మాల్ ఎయిర్‌క్రాఫ్ట్ సమ్మిట్ 2025'

(హెలికాప్టర్లు, చిన్న విమానాల సదస్సు 2025) సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "బ్లాక్ బాక్స్‌ను విదేశాలకు పంపారనేవన్నీ కేవలం ఊహాగానాలే. బ్లాక్ బాక్స్ భారత్‌లోనే ఉంది. ప్రస్తుతం దీనిని ఏఏఐబీ విచారిస్తోంది," అని ఆయన స్పష్టం చేశారు.

జూన్ 12న లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం, అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సమీపంలోని ఒక హాస్టల్ కాంప్లెక్స్‌పై కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ ఘోర దుర్ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న 241 మంది ప్రాణాలు కోల్పోగా, ఒక ప్రయాణికుడు మాత్రమే అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడ్డారు. ప్రమాద స్థలం నుంచి జూన్ 13న బ్లాక్ బాక్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

బ్లాక్ బాక్స్ నుంచి సమాచారాన్ని వెలికితీయడానికి ఎంత సమయం పడుతుందని విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఇది సాంకేతిక అంశమని, ఏఏఐబీ సరైన పద్ధతులను అనుసరించి విచారణ జరుపుతోందని తెలిపారు. "ఏఏఐబీని దర్యాప్తు చేయనివ్వండి, పూర్తి ప్రక్రియను అనుసరించనివ్వండి" అని ఆయన సూచించారు.

ఈ దుర్ఘటన జరిగిన వెంటనే, ప్రమాద కారణాలను దర్యాప్తు చేయడానికి ప్రభుత్వం ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. ప్రమాదానికి ముందు క్షణాల్లో ఏం జరిగిందో తెలుసుకోవడానికి బ్లాక్ బాక్స్ డీకోడింగ్ చాలా కీలకమని మంత్రి గతంలోనే పేర్కొన్నారు. ప్రస్తుతం ఏఏఐబీ నిపుణులు బ్లాక్ బాక్స్‌లోని డేటాను విశ్లేషించే పనిలో నిమగ్నమై ఉన్నారు.

## ఢిల్లీలో రాష్ట్రపతి, ఎన్ఐఏ డైరెక్టర్ ద్వారా అవార్డులు పొందిన పలమనేరు విద్యార్థులు




**పలమనేరు జూన్ 23 సి కె న్యూస్:** నిన్న ఢిల్లీలో రాష్ట్రపతి విజ్ఞాన్ భవన్లో జరిగిన సీఎంఏ కాన్వకేషన్ లో పలమనేరు కు చెందిన రిషబ్ ఆల్ ఇండియా 1 వ ర్యాంకు మరియు శశి శ్రీనివాస్ ఆల్ ఇండియా 11 ర్యాంక్ సాధించిన సందర్భంగా రాష్ట్రపతి మరియు నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ జనరల్ డైరెక్టర్(%చీ×ూ%) సదానందచే ఈ అవార్డులు అందుకోవడం జరిగింది

ఈ ఇద్దరు విద్యార్థులు ఎల్కేజీ నుండి సీఏ సీఎం ఏ వరకు 8 ఆల్ ఇండియా ర్యాంకులు సాధించి కలకత్తా చెన్నై ఢిల్లీ వంటి నగరాలలో ప్రముఖులచే సన్మానాలు పొందారు

ఇప్పుడు ఇద్దరూ మంచి కంపెనీలలో ఇంటర్వ్యూలలో పోటీని తట్టుకొని ఉద్యోగాలు సంపాదించారు ఇద్దరూ మంచి ర్యాంకులు సాధించడం పట్ల పలమనేరు ప్రముఖులు శ్రేయోభిలాషులు ప్రశంసించారు

## ధర్మసాగర్ లో సత్యనారాయణ రాజు స్మారక ఉపన్యాసం ఆదిత్య యాదవ్



**సి కె న్యూస్ జూన్ 24 మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సత్యనారాయణ రాజు స్మారక ఉపన్యాసం."అంది వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని ఆకాశమే హద్దుగా ఎదగాలి. ఆదిత్య యాదవ్ మాదర బోయిన.

ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ధర్మసాగర్ గ్రామ దివంగత ఉపాధ్యాయులు సత్యనారాయణ రాజు స్మారకార్థం "మోటివేషనల్ టాక్' ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు, ధర్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సులో కీలక ఉపన్యాసం చేసిన ఆదిత్య యాదవ్ మాట్లాడుతూ , ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు , ఎదుగుదలకు ఎన్నెన్నో అవకాశాలు వస్తున్నాయి. వాటిని అందిపుచ్చుకొని ఆకాశమే హద్దుగా ఎదగాలి. కృత్రిమ మేధా అనేది సాంకేతిక రంగంలో ఒక విప్లవం. ఇది ప్రయోగశాల స్థాయి దాటి మానవ నిత్య జీవిత సమస్యల పరిష్కారానికి ఉపయోగపడుతున్నది . విద్య ద్వారానే మంచి జీవనశైలి, విద్యార్థుల ప్రగతి సాధ్యం. చదువుతోపాటు ఆటలు, సాహితీ ,సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నట్లయితే చురుకుగా ఉంటారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునేందుకు కొత్త వ్యూహాలు అవసరం. విశ్లేషణాత్మక ఆలోచనలతో ముందుకెళ్లాలి. అందుకు విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి తాను ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రాజు , కుమారుడు బిరుదరాజు రాము, లలిత్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థుల ఉపయోగార్థంగా సోషల్ అండ్ స్టూడెంట్ యాక్టివిస్ట్ ఆదిత్య యాదవ్ బృందం చే షటిల్ రాకెట్స్, బోర్డులు ,షటిల్ నెట్స్ ,షటిల్ కాక్స్ లాంటి క్రీడా సామాగ్రిని పాఠశాలకు వితరణ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవితా దేవి, సురేష్, పద్మజ, కిరణ్ మై, రామకృష్ణ ,రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నరు.

## గిరిజన ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తా

- గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్.
- సమస్యలపై మంత్రులను కలిసిన ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల భాయ్





**సి కె న్యూస్ ప్రతినిధి:** లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మినిస్టర్ క్వార్టర్స్ లో గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని సన్మానించారు. రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరించగా వారం రోజుల్లో గిరిజన అధికారులను సమావేశ పరిచి సమస్యలను పరిష్కరిస్తామని. హామి ఇచ్చారు.

గిరిజన సంక్షేమ గురుకుల%శీ%లా గత 24 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిపై ఉద్యోగం చేస్తున్న 450 మంది నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగులకు

టైం స్కేల్ ఇంప్లిమెంట్ చేయాలని,12 నెలల జీతాలు అమలు చేయాలని ,450 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకు గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, నాన్ టీచింగ్ ఉద్యోగులు ఎవరైనా మరణిస్తే 40,000 వేల తక్షణ ఆర్థిక సాయం అందించాలి. నాన్ టీచింగ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ 20 లక్షలు అందించాలాని, నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులేషన్ చేయాలని వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం కార్మిక, ఉపాధి, మైనింగ్ శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక వెంకటస్వామి ని ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.మంత్రులను వారిలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు అజ్మీర సుశీల భాయి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ శ్రీనివాస్ నాయక్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు తేజావత్ రాందాస్ నాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు. ధరావత్ కిషన్ నాయక్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు జర్పుల రాజ్ కుమార్ నాయక్,ఖమ్మం మహిళా జిల్లా అధ్యక్షురాలు ధారావత్ జ్యోతిబాయ్ , ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి తేజావత్ స్వాతి భాయ్, ఖమ్మం జిల్లా కార్యదర్శి వాంకుడోత్ శేఖర్ నాయక్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు జరుపుల రాజ్ కుమార్ నాయక్, జరుకుల దసరు నాయక్, జరుపుల యేసు కుమార్, భూక్య గోపి నాయక్, బానోత్ దేవేందర్ నాయక్, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర మాన్ సింగ్ నాయక్ పాల్గొన్నారు.

# పీఎం ఉషతో ఉషస్సులు....!

- ఇక డిగ్రీ కళాశాలలో బోధన మెరుగు...!!

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 24,** కేంద్ర ప్రభుత్వ పథకము పీఎం ఉషా (ఉచ్చతార్ శిక్షా అభియాన్) తో పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మహర్దశ పట్టనుంది. ఈ పథకము ద్వారా కళాశాల కు 10 కోట్ల రూపాయలు మంజూరు చేయడమే ఇందుకు కారణము. ఈ నిధుల ద్వారా కళాశాలలో ఈ సంవత్సరము బాలికల కొరకు అన్ని వసతులత తో కూడినటువంటి చక్కని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవంతిని కూడా కళాశాలలోనే నిర్మించడం జరుగుతుంది మరియు కళాశాలలో అదనపు తరగతి గదులను కూడా నిర్మిస్తున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర కొర వసతుల నడుమ 1991లో ఏర్పాటయింది. గత 34 సంవత్సరాల నుండి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుంది. ముఖ్యంగా పాల్వంచ కొత్తగూడెం లోని ఏజెన్సీ ప్రాంతంలోని విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తోంది. కళాశాల అనతి కాలంలోనే అభివృద్ధి చెంది నాక్ 'సీ' గ్రేడ్ నుండి నాక్ 'ఏ'గ్రేడ్ పొందడమే కాకుండా 2024-25 సంవత్సరానికి అటానమస్ హోదాను పొందినటువంటి జిల్లాలోనే మొట్టమొదటి కళాశాలగా నిలిచింది. 2024-25 సంవత్సరానికి దాదాపు కళాశాలలో 700 పైచిలుకు విద్యార్థిని విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. దోస్త్ 2025-26 సంవత్సరానికి గాను డిగ్రీలో అడ్మిషన్లు మొదటి రెండో దశల తర్వాత జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచింది.

కళాశాలలో సౌకర్యాలు%ఔ% కళాశాల గత సంవత్సరం నాక్ "ఏ"గ్రేడ్ తో పాటుగా అటానమస్ హోదా పొందిన జిల్లాలోనే ఏకైక కళాశాల. కళాశాలలో సాంప్రదాయ కోర్సులు అయినటువంటి బిఏ బీకాం బీఎస్సీ బీఎస్సీ లైఫ్ సైన్స్, డైరీ సైన్స్ వంటి సాంప్రదాయ కోర్సులతో పాటుగా ఈ సంవత్సరం నైపుణ్య అభివృద్ధి కొత్త కోర్సులను ప్రవేశ పెట్టడం జరిగింది.దానిలో భాగంగా బీకాంలో ఈ కామర్స్ ఆపరేషన్స్ ను కొత్తగా ప్రవేశ పెట్టడం జరిగింది .ఈ కోర్సులను గౌరవ కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ దేవసేన ఆదేశానుసారం ఈ సంవత్సరం ప్రవేశపెట్టడం జరిగింది .ఈ కొత్త కోర్సులకు ఫీజులను ప్రభుత్వం భరిస్తుంది విద్యార్థులు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు .ఈ కొత్త




కోర్సుల ద్వారా విద్యార్థుల్లో మంచి నైపుణ్యాభివృద్ధి సాధించటం తో పాటుగా ఉపాధి అవకాశాలు కూడా ఎక్కువగా లభిస్తాయి.అదేవిధంగా కళాశాలలో ఎన్ సి సి యూనిట్ మరియు ఎన్ఎస్ఎస్ లో రెండు యూనిట్లు ఉన్నాయి . విద్యార్థులు ఎన్సిసిలో ఎన్ఎస్ఎస్ లో జాయిన్ అయిన తర్వాత వారి ప్రతిభను బట్టి సర్టిఫికెట్ పొందిన తర్వాత వారికి ఉద్యోగాలలో మంచి వెయిటేజ్ లభిస్తుంది. కళాశాల లో అనుభవజ్ఞులైనటువంటి పీహెచ్డీ నెట్ సెట్ అర్హతలు కలిగినటువంటి అధ్యాపక బృందము మరియు విశాలమైనటువంటి తరగతి గదులు, మంచి క్రీడా ప్రాంగణము, పచ్చని చెట్లతో ఆహ్లాదకరమైనటువంటి వాతావరణంతో పాటు,ప్రతి క్లాసులో స్మార్ట్ బోర్డ్ గ్రీన్ బోర్డుతో పాఠాలను చెప్పడం జరుగుతుంది.అదేవిధంగా కళాశాలలో 30 లక్షల విలువ చేసే కంప్యూటర్ ల్యాబ్,అధునాతన సౌకర్యాలు కలిగినటువంటి కళాశాల డిజిటల్ లైబ్రరీ, ఆర్వో వాటర్ ప్లాంట్, విశాలమైనటువంటి సెమినార్ హాలు కలిగి ఉంది. వివిధ రకాల ఎక్విప్మెంట్ కలిగిన సైన్స్ ప్రయోగశాలు కూడా కలిగి ఉన్నాయి .

వివిధ క్రీడలలో రాణిస్తున్న విద్యార్థులు%ఔ%ఈ సంవత్సరం కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు జాతీయస్థాయిలో యూనివర్సిటీ స్థాయిలో లాన్ టెన్నిస్ వాలీబాల్ మరియు కిక్ బాక్సింగ్ వంటి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. ఈ సంవత్సరం జిల్లా క్రీడా శాఖ నుండి కళాశాలకు దాదాపుగా మూడు లక్షల విలువ చేసేటువంటి క్రీడా సామాగ్రి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ సంవత్సరం రెండు లక్షల విలువ చేసే రైఫిల్ షూట్ పరికరాలను బాలబాలికల కోసం కలెక్టర్ అందించడం జరుగుతుంది. ఏజెన్సీ విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ%ఔ%ఇంత మంచి సౌకర్యాలు కలిగినటువంటి జిల్లాలోనే మొట్టమొదటి అటానమస్ మరియు ఏ గ్రేడ్ కళాశాల అయినటువంటి మన కళాశాలలో తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలకు బంగారు భవిష్యత్తును అందించడం కోసం తప్పని సరిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ లోనే జాయిన్ చేయాలని ఆమె కోరారు. దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని ఈనెల 25 తో మూడోదశ అడ్మిషన్ల ప్రక్రియ ముగుస్తుందని చివరి గడువు కాబట్టి అందరూ కూడా తప్పనిసరిగా కళాశాలకు విచ్చేసి కళాశాలలో కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కోటగిరి రాంబాబు సంప్రదించగలరని ఆమె తెలియజేశారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు. 9247864403, 9550836631.

## కాంగ్రెస్ అంటేనే రైతు పక్షపాత పార్టీ



- నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఆదర్శప్రాయం
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

**సి కె న్యూస్ ప్రతినిధి:**
కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు పక్షపాత పార్టీ అని, నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలు ఆదర్శనీయమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ స్పష్టం చేశారు. రైతు భరోసా నిధుల విడుదలకు కృతజ్ఞతగా రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, జిల్లా రైతు కన్వీనర్ నల్లమల వేంకటేశ్వరరావు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అద్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ,జిల్లా, నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ అద్యక్షులు,కార్పొరేటర్లు, డివిజన్ అద్యక్షులు శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహించనైనది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు మన రాష్ట్ర చరిత్రలో లిఖించదగ్గ రోజని ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని రాష్ట్రాలకు మోడల్ గా మన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని, రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులను విడుదల చేసి, ఇప్పటి వరకు 1కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత మన కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలనికోరారు.

అదేవిధంగా ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఏ ఐ సి సి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, శ్రీమతి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , టి పి సి సి అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం చేసి,మిఠాయిలు పంచి సంబురాలు నిర్వహించనైనది.

ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఐ యన్ టి యు సి, మహిళా కాంగ్రెస్, సేవాదళ్, మైనారిటీ, ఎస్ సి సెల్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, కోటేరు నర్సిరెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వేంకటేశ్వరరావు, మాజి యంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య,నగర ఓబీసీ సెల్, ఐ యన్ టి యు సి, ఎస్ టి, మైనారిటీ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్, దేవత్, శంకర్ నాయక్, షేక్ అబ్బాస్ భేగ్,కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, పి ఏ సి ఎస్ చైర్మన్ రావూరి సైదుబాబు,చామకూరి వెంకటనారాయణ,దుద్దుకూరి వేంకటేశ్వరరావు, మందడపు లక్ష్మి మనోహర్,కన్నం ప్రసన్నకృష్ణ, తాతా రఘురాం,వాంకుడోత్ దీపక్ నాయక్,విప్లవ కుమార్ పటేల్, గడ్డం వెంకటయ్య,బీరెడ్డి రమేష్, యాసబోయిన శ్రీశైలం,బబ్బూరి నరేంద్ర, కాళంగి కనకరాజు, బోడా శ్రావణ్,జగదీశ్,జాకీర్ హుస్సేన్, యూసఫ్, పర్వత శ్రీనివాస్, కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, రజి భాయ్, జహీర్ భాయ్, వాసీం,మహమూద్, భూక్యా సురేష్ నాయక్,కందుల శ్రీనివాస్,కొలికపొంగు రమేష్, పాషా , గాదర్ బాబు, కలిమెల భద్రం,ఫరీద్ ఖాద్రి, కొత్తపల్లి పుష్ప, కొర్లపాటి అన్నపూర్ణ,దామా స్వరూప,ఊరుకొండ చంద్రిక,చల్లా ప్రతిభారెడ్డి, జ్యోతి, రమాదేవి, ఝాన్సీ, బలుసు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ లో సీటు సాధించిన బ్రిలియంట్ విద్యార్థి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 24,** జవహర్ నవోదయ వారు ప్రకటించిన పేజ్ 2 నవోదయ ఫలితాలలో సారపాక బ్రిలియంట్ స్కూల్లో చదువుతున్నటువంటి బి .కార్తికేయ సీటు సాధించడం పట్ల బ్రిలియంట్ నవోదయ కోచింగ్ డైరెక్టర్ డాక్టర్. బి.ఎన్.ఆర్ కార్తికేయకు అభినందనలు తెలిపి హర్శ్యం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతి సంవత్సరం నవోదయలో సీట్లు సాధిస్తూ ఎందరో విద్యార్థులను జాతీయస్థాయిలో నిలుపుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు." ప్రయత్నిస్తే ప్రతి విద్యార్థి ప్రతిభావంతుడే"అనడానికి బ్రిలియంట్ నవోదయ కోచింగ్ విద్యార్థులే ప్రత్యక్ష నిదర్శనం అని ఆయన అన్నారు.

ఈ విద్యా సంవత్సరం కూడా ఈనెల 28 నుండి నవోదయ కు కోచింగ్ ఇవ్వనున్నట్లు ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాల్సిందిగా డాక్టర్ బి.ఎన్.ఆర్ కోరారు.

## కొత్తగూడెం రీజియన్ స్థాయి సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సి ఎం పి ఎఫ్ జమ వివరాల పాసు బుక్కులు అందజేయండి.

- ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో పిఎఫ్ కమిషనర్ కనకమ్మకి వినతి పత్రం అందజేత.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 24,** కొత్తగూడెం రీజియన్ స్థాయిలో మణుగూరు కొత్తగూడెం సత్తుపల్లి ఇల్లెందు ఏరియాలోకి చెందిన సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు సంబంధించిన సిఎం పిఎఫ్ 2025 మార్చి 31వ తేదీ వరకు జమ వివరాలు అందజేయవల సిందిగా కోరుతూ మంగళవారం కొత్తగూడెం రీజనల్ సిఎంపిఎఫ్ కార్యాలయంలో (బొగ్గు గని కార్మికుల భవిష్య నిధి) సీఎం పీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ యం కనకమ్మకి వినతి పత్రం అందజేసినట్లు గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నా సర్ పాషా విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి 2025 మార్చి 31వ తేదీ వరకు పూర్తి వివరాలు పిఎఫ్ పాస్ బుక్ అందజేయాలని కోరారు అదేవిధంగా పర్మినెంట్ కార్మికులకు ఏ విధంగా అయితే ఆన్లైన్ సేవలు అందుబాటు లోకి వచ్చాయో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కూడా అదే విధంగా ఆన్లైన్ సేవలో అందుబాటులోకి ఇచ్చే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. అదే విధంగా చనిపోయిన లేదా పనులు మాని వేసిన కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన రిటర్న్ కూడా త్వరితగతిన వారికి అందేలా చూడాలని కోరుతున్నాము నూతనంగా పనిలోకి చేరిన వారికి కూడా పిఎఫ్ నెంబర్లు ఇవ్వాలని మనవి చేసినట్లు ఆయన తెలిపారు.



# గోదావరి వరద బాధితులకు, స్థలం లేని ఆదివాసీ పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి!

- తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి డి పున్నంచంద్.
- ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ సంఘటన) జిల్లా కార్యదర్శి తోలెం మమత




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూన్ 24,** గోదావరి వరద ముంపు బాధితులకు స్థలం లేని ఆదివాసి పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, హైకోర్టు తీర్పును అమలు చేయాలని తెలంగాణ రైతుకూరి సంఘం జిల్లా కార్యదర్శి పున్నంచంద్, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీసంఘటన) జిల్లా కార్యదర్శి తోలెం మమత డిమాండ్ చేశారు. గోదారి వరద బాధితులకు, ఆదివాసి పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, హైకోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బూర్గం పహాడ్ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ రైతు కూలీ సంఘం ప్రగశీల మహిళా సంఘం (స్త్రీసంఘటన) ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి తహసీల్దార్ శిరీష గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. స్పందించిన తహసిల్దార్ సమస్యను త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా నాయకులు పున్న%శీ%చంద్, మమత మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం గోదావరి వరద ముప్పు సమస్య వల్ల గ్రామాలు, కాలనీలు నీట మునిగి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఈ నష్టం బూర్గంపాడు మండలంలో అధికంగా ఉంటుందని తెలిపారు. 2002 నుండి గోదావరి వరద బాధితులు, ఇంటి స్థలం లేని ఆదివాసీలు మెరక ప్రాంతంలో ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 500 రోజులు నిరసన కొనసాగించారన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ వరద ముంపు ప్రభావిత ప్రాంతాల పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్యాకేజీ, మెరక ప్రాంతంలో ఇంటి స్థలాలు సేకరించి డబల్ బెడ్రూమ్ ఇండ్లు కట్టించి ఇస్తామని ఇచ్చిన హామీ నీటి మూటగానే మిగిలిందని అన్నారు. ఫారెస్ట్ వారి ఆక్రమణలో ఉన్న 437/1 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేశారని, వాటిని ఫారెస్ట్ అధికారులు కూల్చి వేయగా బాధితులు హైకోర్టుకు వెళ్లడంతో హైకోర్టు వీరందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి పట్టాలు ఇవ్వాలని తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. అప్పటినుండి ఇప్పటివరకు ఈ మూడు సంవత్సరాలుగా అధికారులకు అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ సమస్య ఇంకా పరిష్కరించబడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి తమ బాధలు తీరుతాయని ఆశగా ఎదురుచూసిన ముంపు బాధితులకు, ఇంటి స్థలాలు లేని ఆదివాసీ పేదలకు నిరాశే మిగిలిందని పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ వర్షాకాలం గోదావరి వరద ముంపు ప్రమాదం పొంచి ఉందని, ఇప్పటికైనా తక్షణమే ఫారెస్ట్ వారి ఆక్రమణలో ఉన్న 437/1 సర్వే నెంబరు రెవెన్యూ భూమిని బయటికి తీసి ఇంటి స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీసంఘటన) జిల్లా అధ్యక్షురాలు కుంజ సోమక్క, జిల్లా నాయకులు సోంది గోపమ్మ, గంజి కోటమ్మ, శాంతికుమారి, బి వెంకటనరసమ్మ, తెలంగాణ రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు కుంజ వెంకటేశ్వర్లు, కారం నరసింహారావు, నాగయ్య, ఊకే సుశీల, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.

మాదకద్రవ్యాల నివారణా వారోత్సవాల పోస్టర్లను విడుదల చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ( సాయి కౌశిక్),జూన్ 24,**
యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధనకై కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ అవగాహనా వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఎస్పీ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే ఆరోగ్య ప్రభావాలు, ఆర్థిక, సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ జిల్లా పోలీసు శాఖ తరఫున నిత్యం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.
యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలు లాంటి చెడు వ్యసనాలకు బానిసలై తమ అమూల్య జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు. విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని అన్నారు.మత్తు పదార్థాలైన గంజాయి,డ్రగ్స్ వంటివి తీసుకుంటే ఆరోగ్యంపై పడే హానికర ప్రభావాలతో పాటు ఆర్థిక నష్టాలు, సమాజంలో గుర్తింపు గౌరవం ఉండదని సూచించారు.ఈ డ్రగ్స్ నిర్మూలన కొరకు జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని అన్నారు.యవత,విద్యార్థులు మత్తు పదార్థాలకు, గంజాయికి దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే వెంటనే పోలీసులు వారికి సమాచారం అందించాలని అన్నారు.అనంతరం మిషన్ పరివర్తన్ మాదక ద్రవ్యాల సమాజ నిర్మూలనే లక్ష్యంగా తయారు చేసిన పోస్టర్లను ఆవిష్కరించి డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా ప్రతి ఒక్కరూ సైనికుల వలె పాటుపడాలన్నారు.డ్రగ్స్ నిర్మూలన సోల్జర్ గా నమోదు చేసుకోవడానికి లింక్ ద్వారా నమోదు చేసుకోవచ్చు అన్నారు.
డ్రగ్స్ నిర్మూలన సోల్జర్ గా నమోదు చేసుకోవడానికి లింక్..
%ప్త్రజూం://ఋశీఎం.ప్రశీశీస్త్రశ్రీవ.ఔశీఎ/టశీతీఎం/ు/వ/1ఖీూ×జూబూాటూఅఖ=2బిజూశఖ౯3ఎశీఏజప్రూజ=శ్రీ2హ4జు30జ63శ౫వాూఏఒ+ంౌు/జఱవఔటశీతీఎ?జూశ్రీఱ=1
డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా సెలబ్రిటీల మెసేజ్ లు చూచుటకు లింక్
%ప్త్రజూం://నతీ.ఎవ-నతీ.ఔశీఎ/శ్రీఱఅఏ-శ్రీఱర/ౌ2హరూనజీ/ఒప్త్రశీష
ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,సీఐ శ్రీనివాస్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,1టౌన్ సీఐ కరుణాకర్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, జూలూరుపాడు సీఐ ఇంద్రాసేనారెడ్డి, అశ్వారావుపేట సీఐ నాగరాజు రెడ్డి,ఆర్ఐలు నరసింహారావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# ఊరు ఊర రైతు భరోసా సంబరాలు

- కేశంపేట లో రైతు భరోసా సంబరాల్లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



**సి కె న్యూస్ షాద్ నగర్: జూన్ 24**
రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి ఇప్పటివరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన రేవంత్ సర్కార్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ రోజు తెలంగాణ వ్యాప్తంగా రైతు భరోసా సంబరాలు జరుపుకుంటున్న సందర్భంగా రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల కేంద్రం లో నిర్వహించిన రైతు భరోసా సంబరాల్లో పాల్గొన్న కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారి ఫోటో లకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతులకు సాగునీరు అందించాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మలవెంకట్ రెడ్డి.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 23.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ వలిగొండ మండలం పంట పొలాలకు అందే సాగునీరుకు అడ్డుకట్ట వేసి అభివృద్ధి పనులను చేపట్టడం సరైన పద్ధతి కాదని కల్వర్టు కట్టే ప్రాంతంలో పక్క నుండి పైప్లైన్ ద్వారా నీరు అందించాలని బీఆర్ఎస్ వలిగొండ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. వెలువర్తి చెరువు నుండి అలాగే ఇతర క్రింది ప్రాంతాలకు వెళ్ళే సాగునీరు భీమలింగం కాలువను వలిగొండ కాటేపల్లి రోడ్డు విస్తరణలో భాగంగా చేపట్టే పనుల్లో కొన్నిచోట్ల కల్వర్టుల నిర్మాణం కోసం పూడ్చివేసిన కాలువలతో రైతులు సాగునీరు లేక పంటలను ఎలా పండించుకోవాలని ప్రశ్నించారు. సమస్యను పరిష్కరించాలని స్థానిక రైతులతో కలిసి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు చేపడతామని అధికారులు తెలిపినట్లుగా పేర్కొన్నారు.రానున్న వానకాల పంటకు రైతులకు సాగునీరు అందించేలా పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ముద్దాపురం గ్రామ శాఖ అధ్యక్షులు వాకిటి ధర్మారెడ్డి శ్యామల నర్సిరెడ్డి వాకిటి వెంకట్ రెడ్డి నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# దేశాల మధ్య చిచ్చుపెడుతున్న అమెరికా.




- యుద్ధాలకు స్వస్తి చెప్పి ప్రపంచ శాంతి నెలకొల్పాలి.
- వామపక్షాల ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో నిరసన.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 24,** కొత్తగూడెం : పశ్చిమాసియా పై సామ్రాజ్యవాద ఆధిపత్యం చెలాయించడానికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దేశాల మధ్య చిచ్చుపెడుతూ యుద్ధాలను ప్రోత్సహిస్తున్నాడని వామపక్ష పార్టీల జిల్లా నేతలు ఆరోపించారు. అఖిలభారత వామపక్ష పార్టీల దేశవ్యాపిత నిరసన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం నుంచి సిపిఎం కార్యాలయం మీదుగా బస్టాండు సెంటరు వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, సిపిఎం జిల్లా నాయకులు అన్నవరపు సత్యనారాయణ, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షం, న్యూ డిమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇరాన్ దేశంపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడికి అమెరికా ప్రోత్సహించడమే కాకుండా ఆ దేశంపై స్వయంగా బాంబుదాడులకు పూనుకుందని ఇది అంతర్జాతీయ చట్టాలను భేఖాతరు చేస్తూ ఇతర దేశాల సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసేవిధంగా అమెరికా పోకడలు ఉన్నాయన్నారు. తక్షణమే యుద్ధాలకు స్వస్తి చెప్పి ప్రపంచ శాంతిని నెలకొల్పాలని, ప్రపంచదేశాలపై అమెరికా కర్రపెత్తనాన్ని కండించాలని నాయకులు పిలుపునిచ్చారు. అమెరికా తీరుపై ప్రధాని మోడీ నోరుమెదపక పోవడం వెనుక ఆంతర్యం ఏమిటని, అమెరికాతో చేయికలిపి యుద్ధాలను మోడీ ప్రోత్సహిస్తున్నాడా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, జక్కుల రాములు, నేరెళ్ల రమేష్, బోయిన విజయ కుమార్, పి సత్య నారాయణా చారి, ధర్మరాజు, గుత్తుల శ్రీనివాస్, మూడ్ గణేష్, షాహీన్, షమీమ్, శాంతి, సిపిఎం జిల్లా నాయకులు లిక్కి బాలరాజు, లక్ష్మి, సిపిఐ ఎమ్మెల్ మాస్ లైన్ జాటోతు కృష్ణ, ఉమర్, గౌని నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా నిధులు జమ. ఎమ్మెల్యే కుంభం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 23.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో సాగులో ఉన్న ప్రతి గుంటకు రైతు భరోసా నిధులు 9 రోజుల్లోనే పూర్తిగా రైతుల ఖాతాల్లో జమయాయని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు మంగళవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు అనంతరం స్థానిక రైతు వేదికలో టెలి కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు భరోసానిధుల జమ ప్రక్రియను పూర్తి చేయడం రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారి అని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోవు లేకున్నా కూడా రైతు సంక్షేమంలో ఎలాంటి రాజి పడకుండా వానాకాలం రైతు భరోసా పథకాన్ని పూర్తిచేసిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆనందంలో మునిగిపోయారని ఇంతకు ముందు రెండు నాలుగు నెలల సమయం పట్టిదని కానీ రేవంత్ ప్రభుత్వం కేవలం 9 రోజుల్లోనే పూర్తి చేసిందని రైతులు ఆనంద వ్యక్తం చేస్తున్నారన్నారు రైతు రుణమాఫీ కూడా చెప్పినట్టుగానే ఆగస్టు 15లోగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు దేశంలో ఈ రాష్ట్రం అమలు చేయనివిధంగా సన్నలకు మద్దతు ధరపై రూ 500 బోనస్ ప్రకటించామని ద్వారా అదనంగా రూ 2 వేల కోట్లకు పైగా రైతులు లబ్ధి పొందారన్నారు ఇది ఇందిరమ్మ రాజ్యం అని.. ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతుల రాజ్యమని మరోసారి ఆ ప్రభుత్వం రుజువు చేసిందని అన్నారు రైతు భరోసా ద్వారా అందుకున్న నిధులను రైతులు పంట పెట్టుబడులకు వాడుకొని మంచి పంటలు పండించుకోవాలని ఆకాంక్షించారు ఇప్పటికే రైతుల సంక్షేమం కోసం మా ప్రభుత్వం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిందన్నారు రైతుల సంక్షేమమే మాకు తొలి ప్రాధాన్యమని అందుక నుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మేమందరం కలిసి పని చేస్తున్నామన్నారు రైతుల సంక్షేమం పట్ల మా ప్రభుత్వ వైఖరి చిత్తశుద్ధి ఏమాత్రం మారదని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు తుమ్మల యుగేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య పబ్బు ఉపేందర్ బోస్ మాజీ ఎంపీటీసీ పలుసం సతీష్ గౌడ్ చెరుకు శివయ్య గౌడ్ బండారి నరసింహారెడ్డి మామిడి నరేందర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి ఈపీ ఆపరేటర్స్ పదోన్నతులు కల్పించాలి ఇతర సమస్యలు పరిష్కరించాలి.

- హెచ్ఎంఎస్, ఐ ఎఫ్ టి యుల ఆధ్వర్యంలో కొత్తగూడెం లో జీఎం పర్సనల్ కవిత నాయుడుకి వినతి పత్రం అందజేత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 24,**సింగరేణి వ్యాప్తంగా వివిధ ఓసీ గనులలో పనిచేస్తున్న ఈపి ఆపరేటర్ల పదోన్నతులకు సంబంధించి మరియు ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హెచ్ఎంఎస్ మరియు ఐ ఎఫ్ టి యు ల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో జీఎం పర్సనల్ ఐ ఆర్ అండ్ పిఎం కవితా నాయుడుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ నాయకులు ఎండి రియాజ్ అహ్మద్, గోదావరి లోయ బొగ్గ గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ కొత్తగూడెం రీజియన్ స్థాయి ఈ పీ ఆపరేటర్లకు సంబంధించి “ఏ” గ్రేడ్ పదోన్నతుల ఆర్డర్స్ లెటర్లు అభ్యర్థులకు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా హయ్యర్ గ్రేడ్ ఆపరేటర్లకు పదోన్నతులు ఇచ్చిన వెంటనే మాకు కూడా సీ గ్రేడ్ పదోన్నతులు ప్రక్రియ ప్రారంభం అవుతుందని సింగరేణి వ్యాప్తంగా వేయికళ్లతో ఎదురుచూస్తున్నటు వంటి జూనియర్ ఆపరేటర్లకు కూడా సకాలంలో పదోన్నతులు ఇచ్చి ప్రోత్సహించాల్సి ఉంది దీనికై “డి” గ్రేడ్ లో రెండు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసి అర్హులైన ఆపరేటర్ల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడంతో పాటు జాప్యం చేయకుండా “సి”గ్రేడ్ పదోన్నతులు ఇవ్వాలని కోరారు, కొత్తగూడెం రీజియన్ స్థాయి బి మరియు స్పెషల్ గ్రేడ్ పదోన్నతుల ఆర్డర్స్ త్వరిత గతిన ఇవ్వాలి మణుగూరులో డి గ్రేడ్ పదోన్నతుల అర్హత పరీక్షలలో డిస్ క్వాలిఫైడ్ అయి తిరిగి రీ టెస్టులో క్వాలిఫైడ్ అయిన ఐదుగురికి మార్చి ముప్పై ఒకటి నుంచి బ్యాక్ డేట్ ఇచ్చి న్యాయం చేయాలి, ఈపి ఆపరేటర్ల సూటబుల్ జాబ్ సమస్యను పరిష్కరించాలి , కొత్తగూడెం రీజియన్ నుండి గోదావరిఖనికి వివిధ శిక్షణల నిమిత్తం టిటిసి వెళ్లే వారికి రానుబోను ఓడి ఇవ్వాలి ఈ కార్యక్రమంలో నాయకులు వై ఆంజనేయులు, అనిల్ రెడ్డి, సారయ్య, ఎండి రకీబ్, ఎండి ఆసిఫ్ పాషా, ఎండి షబ్బీర్ పాషా, రమణ, జక్కుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఎర్ర జెండానే అండ

సిపిఐ జిల్లా నాయకులు గూగులోత్ రామ్ చందర్

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, ( వెంకటేష్) జూన్ 24,**టేకులపల్లి మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరసిల పోరాటాలు నిర్వహించాలని సిపిఐ జిల్లా నాయకులు గూగులోత్ రామ్ చందర్ అయిత శ్రీరాములుఅన్నారు. అర్హులైన నిరుపేదలకు రాజకీయ జోక్యం లేకుండా అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టేకులపల్లి మండలంలోని నూతన గ్రామ శాఖ మహాసభలు జరిగాయి. పెట్రాంచలక స్టేజి శాఖ కార్యదర్శి సహాయ కార్యదర్శిగా బాదావత్ రాందాస్ గూగు లోత్ మంగ్యా ను. బొమ్మనపల్లి శాఖ కార్యదర్శి సహాయ కార్యదర్శిగా దేగల రమేష్ కోరుకొప్పుల వెంకటేశ్వర్లు ను. బిల్లుడు తండా శాఖ కార్యదర్శి సహాయ కార్యదర్శిగా భూక్య మోతి బానోతు విజయ ను. చింతా లంక శాఖ కార్యదర్శి సహాయ కార్యదర్శిగా జోగా కృష్ణవేణి నాగేంద్రబాబును ఎన్నుకున్నామని తెలిపారు



## నేడు తెలంగాణ రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు: డిప్యూటీ సీఎం



**సి కె న్యూస్ ప్రతినిధి:**తెలంగాణ సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జరిగిన "రైతు నేస్తం - రైతు భరోసా" సంబరాల కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన ఒక అద్భుత ఘట్టంగా నిలిచింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో, కేవలం తొమ్మిది రోజుల వ్యవధిలో రూ. 9,000 కోట్లను సుమారు 70 లక్షల రైతుల ఖాతాల్లో జమ చేసింది. ఈ అసాధారణ నిర్ణయం దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇంత తక్కువ సమయంలో సాధ్యం కాని ఘనతగా నిలిచింది. ఈ కార్యక్రమం రాజీవ్ గాంధీ గారి స్ఫూర్తితో, రైతాంగ సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న చారిత్రక నిర్ణయం.

వ్యవసాయం, రైతుల సంక్షేమం అనేది కాంగ్రెస్ పార్టీ యొక్క ఆత్మ. దేశంలో గ్రీన్ రివల్యూషన్‌ను తీసుకొచ్చిన కాంగ్రెస్, రైతులకు ఉచిత విద్యుత్, మద్దతు ధర, పంట రుణాలు, స్ప్రింక్లర్, డ్రిప్ ఇరిగేషన్ వంటి విప్లవాత్మక చర్యలను అమలు చేసింది. రైతులు, వ్యవసాయ కూలీల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోంది.

రైతు భరోసా కార్యక్రమంతో పాటు, తెలంగాణ ప్రభుత్వం రూ. 21,000 కోట్ల రుణమాఫీని అమలు చేసింది. అంతేకాకుండా, భూమి లేని నిరుపేద కూలీ కుటుంబాల కోసం "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పథకం కింద సంవత్సరానికి రూ. 12,000 ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ చర్యలు రైతులు, కూలీలు, నిరుపేదల సంక్షేమం పట్ల ప్రజా ప్రభుత్వం యొక్క నిబద్ధతను స్పష్టం చేస్తున్నాయి.

గత టీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కోసం అరకొర చర్యలతో సరిపెట్టింది, వడ్డీ రహిత రుణాలు, స్ప్రింక్లర్స్, డ్రిప్ ఇరిగేషన్, పంట నష్టపరిహారం వంటి కీలక పథకాలను నిలిపివేసింది. దీనికి భిన్నంగా, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం సమగ్రమైన చర్యలు చేపడుతోంది.

జూన్ 16న అగ్రికల్చర్ యూనివర్సిటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రకటించినట్లుగా, తొమ్మిది రోజుల్లో రూ. 9,000 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసి, ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు జరుపుతున్నాం. రైతాంగ సోదరులందరు ఈ పండగలో భాగస్వాములై, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి.

## మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి ...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- భూ నిర్వాసితులతో చర్చలు జరపాలి
- మున్నేరు రిటైనింగ్ వాల్ పనుల పురోగతి, భూ నిర్వాసితులకు ఇవ్వనున్న ప్రభుత్వ స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ - 24:**మున్నేరు నది కిరువైపులా చేపట్టిన రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతి, భూ నిర్వాసితులకు పోలేపల్లి వద్ద కేటాయించనున్న ప్రభుత్వ స్థలాన్ని మంగళ వారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ కరుణగిరి, రాజీవ్ గృహకల్ప, పోలేపల్లి వద్ద క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రిటైనింగ్ వాల్, డ్రెయిన్, రోడ్డు నిర్మాణాలు, పరిహార భూమి అభివృద్ధి పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎర్త్ వర్క్ 41 శాతానికి పైగా, సిమెంట్ కాంక్రీట్ పనులు 32 శాతం మేర పూర్తయినట్లు, నగరం నుండి వివిధ డ్రెయిన్ల నుండి వచ్చే వరద నీరు నిర్వహణ గురించి, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి చర్యల గురించి అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మున్నేరు నదికి ఇరువైపులా ఎనిమిదిన్నర కిలో మీటర్ల చొప్పున మొత్తం 17 కిలో మీటర్లు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాల్సి ఉందని, దీని కోసం 138 ఎకరాల పట్టా భూమి సేకరించాల్సి ఉందని తెలిపారు. ప్రభుత్వ భూమి, అభ్యంతరం లేని చోట్ల పనులు జరుగుతున్నాయని అన్నారు. పోలేపల్లి రెవెన్యూ గ్రామంలో అందుబాటులో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టు 300 ఎకరాల ప్రభుత్వ భూమిని అన్ని విధాల అభివృద్ధి చేసి, భూ నిర్వాసితులకు పరిహారంగా అందించేలా ఒప్పించాలని కలెక్టర్ అన్నారు. పరిహారంగా ఇవ్వనున్న భూమిని చదును చేసి, ప్లాట్లుగా విభజించి, రోడ్లు, ప్రభుత్వ పరంగా అన్ని సదుపాయాల కల్పన చేసి, భూ విలువ గురించి భూ నిర్వాసితులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఇప్పటి వరకు 70 ఎకరాల వరకు భూములు ఇవ్వడానికి పట్టాదారులు ఒప్పుకున్నట్లు, మిగతా వారితో చర్చలు జరిపి ఒప్పించాలని కలెక్టర్ తెలిపారు.

మున్నేరు వరదలతో నష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మున్నేరు వరదలకు పై నుండి వచ్చే ఆకేరు తదితర నీటి మట్టాలను, ప్రవాహ ఉధృతులను ఎప్పటి కప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో జలాశయాలు, నదుల నీటి మట్టాలపై ప్రతిరోజు నివేదిక ఇవ్వాలని, ప్రమాద స్థాయినీ ముందస్తుగానే సమాచారం ఇచ్చినచో, ప్రభావిత ప్రాంతాల ప్రజల తరలింపు ప్రక్రియతో నష్టం జరగకుండా చర్యలు చేపట్టవచ్చని కలెక్టర్ అన్నారు. ఇర్రిగేషన్ అధికారులు ఈ దిశగా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఇఇ అనన్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహశీల్దార్లు సైదులు, రాంప్రసాద్, ఇర్రిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్షకు పైగా ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్

- చురుకుగా సాగుతున్న నిర్మాణ పనులు
- ఒక్కో ఇంటికి 40 మెట్రిక్ టన్నుల ఇసుక ఉచితం
- రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీనివాస రెడ్డి

**సి కె న్యూస్ ప్రతినిధి:**హైదరాబాద్: రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియ శరవేగంగా సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇప్పటి వరకు దాదాపు 3 లక్షల ఇండ్లు మంజూరు చేయగా ఇందులో 2.37 లక్షల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను కూడా అందజేయడం జరిగిందన్నారు. 1.03 లక్షల ఇళ్లు గ్రౌండింగ్ అయ్యాయని వివిధ దశల్లో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

మంగళవారం నాడు సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై అధికారులతో మంత్రిగారు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 22,500 కోట్ల రూపాయలతో నియోజకవర్గానికి 3,500 చొప్పున 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఈ నెల 23వ తేదీ వరకు గ్రేటర్ హైదరాబాద్ (జిహెచ్ఎంసి) మినహా రాష్ట్రంలోని 95 నియోజకవర్గాలకుగాను 88 నియోజకవర్గాలలో లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ పూర్తయిందని, వర్షాకాలం సీజన్ ను దృష్టిలో పెట్టుకొని గ్రౌండింగైన ఇండ్లను వీలైనంత త్వరగా బేస్మెంట్ పనులు పూర్తి చేసుకునేలా నిరంతరం మానిటరింగ్ చేయాలని అధికారులకు సూచించారు.

ఇండ్ల మంజూరు, గ్రౌండింగ్ లో సూర్యాపేట, పెద్దపల్లి, భూపాలపల్లి, హనుమకొండ, వికారాబాద్, సిద్దిపేట, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల పనితీరు మరింత మెరుగు పడాలని, తక్షణమే ఆయా జిల్లాలపై ప్రధానంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.




ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వం ఒక్కో ఇంటి కోసం 40 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా అందిస్తోందని ఈ ప్రయోజనాన్ని పూర్తిస్థాయిలో లబ్ధిదారులు పొందే విధంగా క్షేత్ర స్థాయిలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని బట్టి లబ్దిదారులకు ప్రతి సోమవారం చెల్లింపులు జరుపుతున్నామని తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా నాలుగు విడుతల్లో ఇందిరమ్మ లబ్దిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలోని జమ చేస్తున్నామని తెలిపారు. బేస్మెంట్ పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు, గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత 1.25 లక్షలు, స్లాబ్ పూర్తయిన తర్వాత 1.75 లక్షలు, మిగిలిన పనులు పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు విడుదల చేస్తున్నామని తెలిపారు.

ఇంటి స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇప్పటివరకు కేటాయించని డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయించాలని, అలాగే మొండి గోడలతో ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లను పూర్తి చేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్ధిదారులే పూర్తి చేసుకోవడానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే అందిస్తుందన్నారు. ప్రధానంగా డబుల్ బెడ్రూం అసంపూర్తిగా ఉన్న జీహెచ్ఎంసి, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్ నగర్, వరంగల్ జిల్లాలపై అధికారులు ప్రధానంగా దృష్టి సారించాలన్నారు.

## వన మహోత్సవం సందర్భంగా బ్లాక్ ప్లాంటేషన్ క్రింద పెద్ద ఎత్తున మొక్కలు నాటాలి...




- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- రైతులకు సమృద్ధిగా ఎరువుల సరఫరాకు పకడ్బందీ చర్యలు
- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై సీఎస్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -24:**వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బ్లాక్ ప్లాంటేషన్ క్రింద పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.

వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్లు, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, టీబీ ముక్త్ భారత్, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ లతో సీ.ఎస్., అటవీ పర్యావరణ శాఖ మంత్రి చర్చించి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా సి.ఎస్. మాట్లాడుతూ పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు పూర్తి అయ్యేటట్లు చూడాలని అన్నారు. జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై సమీక్షించాలని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి నియంత్రించాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జూన్ 21 నాటికి రెవెన్యూ సదస్సులను పూర్తి చేసుకున్నామని, ఖమ్మం జిల్లాలో 73 వేల 463 దరఖాస్తులను స్వీకరించామని అన్నారు. దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసి నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారం సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.

గత 3 సంవత్సరాల పాటు సీజనల్ వ్యాధులు వచ్చిన ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ప్రతి శుక్రవారం ఫ్రై డే డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా ఖమ్మం జిల్లాలో అమలు అవుతుందని అన్నారు. టీబీ ముక్త్ భారత్ లో భాగంగా మొబైల్ టీం పెంచి త్వరితగతిన అవసరమైన వారికి పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. వైద్య కళాశాలకు సంబంధించి మెడికల్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టి ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం క్రింద నాటే ప్రతి మొక్క జియో టాగింగ్ చేసి ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రఘునాథ పాలెం, తిరుమలాయపాలెం మండలాలలో 15 ఎకరాల ఖాళీ స్థలంలో బ్లాక్ ప్లాంటేషన్ క్రింద మియావాకి విధానంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

బ్లాక్ ప్లాంటేషన్ లో అవసరమైన మొక్కలు నాటేందుకు గుంతల తవ్వకం ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టాలని, మధ్యలో వాకింగ్ ట్రాక్ కూడా ఏర్పాటు చేయాలని, అర్బన్ పార్క్ లాగా తయారు చేయాలని కలెక్టర్ సూచించారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం సంబంధించిన రిపోర్ట్ పకడ్బందిగా అందించాలని అన్నారు. వైరల్ ఫీవర్ ఉన్న ప్రతి ఒక్కరికీ తప్పని సరిగా డెంగ్యూ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రతి రోజు ఎన్ని పరీక్షలు జరుగుతున్నాయో ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి కూడా పక్కా సమాచారం అందేలా ఆదేశాలు జారీ చేయాలని, ఫ్రై డే డ్రై డే కార్యక్రమం పక్కాగా జరగాలని అన్నారు.

టీబీ ముక్త్ భారత్ లో నిర్దేశిత లక్ష్యం ప్రకారం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డీపీఓ ఆశాలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఈ.డి. హౌసింగ్ భూక్యా శ్రీనివాస్, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఆర్డీఓ లు నరసింహా రావు, రాజేందర్ గౌడ్, హార్టికల్చర్ అధికారిణి అనిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న, ఎస్ఐ, చైతన్య కుమార్ రెడ్డి



**జూన్ 24( సి కే న్యూస్) చేగుంట:** మంగళవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో జరిగిన రైతుభరోసా సంబరాల్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రైతులతో మాట్లాడారు. హైదరాబాదులోని రైతునేస్తం వేదిక నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రితో పాటు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చేగుంట మండల్ చందాయిపేట్ గ్రామ రైతు వేదికలో నిర్వహించిన రైతు భరోసా కార్యక్రమంలో చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని రైతులతో కలిసి వీక్షించారు.

అనంతరం ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రైతు భరోసా పథకం ద్వారా విత్తనాలు, ఎరువులు, యాంత్రికరణ, పనుల కోసం అవసరమైన పెట్టుబడి కోసం, ప్రభుత్వం సహాయం అందిస్తుందని, ఇది రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. ఇప్పటికే మండలం లో ఉన్న 12879మంది రైతులకు 10,03,95,162, రూపాయలు రైతుబంధు పడింది అని తెలిపారు

ఈ కార్యక్రమంలో వ్యవసాయ క్లస్టర్ అధికారి శోభారాణి, ఏ,ఎస్ఐ. సమియోద్దీన్, రైతులు, కొండి మల్లేశం, పబ్బ నాగేష్ గుప్తా, ఆనందాస్ ఆంజనేయులు, అచ్చంపేట యాదగిరి, బాసరాజు, బజాజ్ స్వామి గౌడ్, తలారి రాములు, దామోదర్ రెడ్డి,బాలమల్ల, ప్రవీణ్, రవీందర్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ 12 వార్డు లో మహిళ కమిటీ ఏర్పాటు

షాద్ నగర్ టౌన్ బీసీ సేన టౌన్ అధ్యక్షులు కాటం భాగ్యలక్ష్మి గౌడ్ ఆధ్వర్యంలో



**సి కే న్యూస్ షాద్ నగర్ : జూన్ 24**

షాద్ నగర్ మున్సిపాలిటీలో ఉన్న 12 వ వార్డులో షాద్ నగర్ బిసి సేన టౌన్ అధ్యక్షురాలు ఆధ్వర్యంలో మహిళా కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం. అనంతరం కాటం భాగ్యలక్ష్మి గౌడ్ మాట్లాడుతూ.. షాద్నగర్ టౌన్ లో బీసీ కమిటీ చేస్తానని ప్రతి మహిళా ముందుకు రావాలని 75 సంవత్సరాలుగా వెనుకంజలో ఉన్న మనం ఇప్పుడైనా ముందుకు వచ్చి సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని మహిళలందరినీ మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి మహిళకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ

ఈ కార్యక్రమం విచ్చేసిన పెద్దలు అసెంబ్లీ బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి ఫరూక్నగర్ మండల మహిళా అధ్యక్షురాలు జక్కల జలజ జిల్లేడు చౌదర్ గూడా మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ ఫరుక్ నగర్ మండల మహిళ ఉప అధ్యక్షురాలు స్రవంతి రాజ్ 15 వ వార్డు మహిళ ఉపాధ్యక్షురాలు సింధూర ,మహిళా కమిటీ, అధ్యక్షురాలు కురువ గడ్డ సుశీల ఉపాధ్యక్షులు ,కుమ్మరి సిరిగిరి లావణ్య,ప్రధాన కార్యదర్శి ,కుమ్మరి శ్యామల,కార్యదర్శి , మణెమ్మగౌడ్,కోశాధికారిజి,గంధం కవిత , తదితరులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# చేగుంట జూనియర్ కాలేజీలో డ్రగ్స్ అవేర్నెస్ సదస్సు



**జూన్ 24 (సి కె న్యూస్) చేగుంట** :చేగుంట మండల పట్టణ కేంద్రంలో జూనియర్ కాలేజీలో జిల్లా కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు నషా మూక్త భారత్ లో భాగంగా కాలేజీ విద్యార్థి విద్యార్థులకు కాలేజీ విద్యార్థి విద్యార్థులకు డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు ప్రమాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహనపై దుర్వినియోగం, వ్యసనం యొక్క ప్రమాదాల గురించి విద్యార్థులకు మరియు ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాలు తరచుగా యువత తల్లిదండ్రులకు సమాజాలను లక్ష్యంగా చేసుకొని ప్రమాదకద్రవ్యాల వాడకాన్ని నిర్దేశించడానికి మరియు ఆరోగ్యకరమైన జీవితచైరిని ప్రోత్సహించడానికి ఎలా ఉండాలో వారు సూచించారు, దీనిలో భాగంగా గోడ పత్రికను జూనియర్ కాలేజీ గోడలపై అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, జిల్లా, బాలల పరిరక్షణ విభాగం అధికారులు బాల నరసింహులు కిరణ్ కుమార్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ లెక్చరల్ మరియు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు

# సకాలంలో జెసిబి లేకపోతే ప్రయాణం లేదు.

- " ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది."
- "చినుకు పడితే చిరాకే" భవిష్యత్తుని గుర్తించిన సీకే న్యూస్."
- "ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రయాణకులకు శాపంగా మారింది."



**" వెంకటాపురం మండల సీకే న్యూస్ రిపోర్టర్ ముల్తాని."**ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో యాకన్న గూడెం గ్రామ శివారిలో గల రాళ్లవాగు వంతెన నిర్మాణం విషయంలో అశ్రద్ధ వహించిన ప్రభుత్వం, పాత్రికేయ బృందం కథనాలు ప్రచురింపజేసిన అధికారులు సకాలంలో స్పందించక పోవడం వలనే ప్రయాణిక ఇబ్బందులకు కారణం, నియోజకవర్గ ఎమ్మెల్యే తనిఖీ చేసిన ఫలితం సున్నా... రాష్ట్రవ్యాప్తంగా తొలకరి చిరుజల్లు కురిస్తేనే వెంకటాపురం- భద్రాచలం రహదారి ప్రయాణం ఇలా ఉంటే వర్షాకాలంలో ఇక ముసురు పడితే ప్రయాణం ఎలా అని ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్నారు.. ఇకనైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలవుతాయో లేదో అన్న విషయం పక్కనపెట్టి, కనీసం రహదారి పనులను వేగవంతం చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు..

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం... సీఎం రేవంత్ రెడ్డి

- 18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి లక్షా 4 వేల కోట్ల రూపాయలు
- రైతు భరోసా విజయోత్సవ సభ కార్యక్రమానికి కూసుమంచి రైతు వేదిక నుంచి హాజరైన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -24:**రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

హైదరాబాద్ లో మంగళవారం ఏర్పాటు చేసిన రైతు విజయోత్సవ సభ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీఎస్ కె. రామకృష్ణారావు లతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హాజరయ్యారు.

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 70 లక్షలకు పైగా రైతులకు కోటి 49 లక్షల పైగా ఎకరాలకు ప్రభుత్వం 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు జమ చేసిన నేపథ్యంలో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టానని, అండగా నిలిచిన తెలంగాణ రైతాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భూమి కోసం భుక్తి కోసం రైతాంగ పోరాటాలు జరిగాయని, భూమి చుట్టూ మన జీవితం ముడిపడి ఉందని అన్నారు. వ్యవసాయం దండగ పరిస్థితి నుంచి వ్యవసాయం పండుగ చేయాలని గతంలో డాక్టర్ వైయస్సార్ నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్తు అందించడంతో పాటు పెండింగ్ విద్యుత్ బకాయిలను రద్దు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత రైతాంగం మాత్రమేనని, రైతులు, మహిళలు, తెలంగాణ ఉద్యమ కారులు, విద్యార్థులే తమ ప్రాధాన్యత అని అన్నారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల 35 వేల 964 మంది రైతులకు 20 వేల 617 కోట్ల రూపాయలు వారి ఖాతాలలో జమ చేసి రెండు లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేసి దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజున రైతులను రుణ విముక్తి చేశామని అన్నారు. కొనుగోలు ప్రభుత్వ పరిధిలోని అంశం కాదని గత పాలకులు బాధ్యత నుంచి తప్పుకుంటే, ప్రజా ప్రభుత్వం రైతులు పండించిన చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడమే కాకుండా సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లించిందని అన్నారు.

ప్రజా ప్రభుత్వం అందించిన భరోసా మేరకు తెలంగాణ రైతాంగం వరి పండించడంలో పంజాబ్, హర్యానా రాష్ట్రాలను దాటిందని, 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించిందని, గతంలో తాళ్ల పేరుతో రైతులకు 10 కిలోల వరకు కటింగ్ చేసే వారని, నేడు ఆ దోపిడీనీ తమ ప్రభుత్వం పూర్తిగా నిలువరించిందని, రైతులకు మద్దతు ధర 48 గంటల్లో జమ చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు.

18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి లక్షా 4 వేల కోట్ల కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం ఖర్చు చేసిందని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం క్రింద క్యాంటీన్, పెట్రోల్ బంక్, రైస్ మిల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, ఆర్టీసీ సంస్థలో అద్దె బస్సులు వంటి అనేక వినూత్న వ్యాపారాలను మహిళలతో ప్రారంభిస్తున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహిళలకు మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని, హైదరాబాదులో శిల్పారామం దగ్గర నాలుగు ఎకరాల స్థలం కేటాయించి మహిళా స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తి చేసే వస్తువులు అమ్మకానికి షాపులు ఏర్పాటు చేశామని, ప్రభుత్వ పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల చేతిలో పెట్టామని, ఏక రూప దుస్తులను మహిళా సంఘాలతో కుట్టిస్తున్నామని అన్నారు. గోదావరి, కృష్ణా నది జలాలపై చర్చకు ప్రతిపక్ష నాయకులు ముందుకు రావాలని, అసెంబ్లీలో చర్చకు స్పీకర్ కు లేఖ రాస్తే వెంటనే శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి అసెంబ్లీను సమావేశ పరుస్తారని అన్నారు.

రైతును రాజు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని, రాబోయే రోజుల్లో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తామని అన్నారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను 70 లక్షల రైతుల ఖాతాలో జమ చేయడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన గొప్ప కార్యక్రమం అని, వ్యవసాయానికి ఉచిత కరెంట్, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించాలని మద్దతు ధర, బ్యాంకుల ద్వారా ప్రయార్టీ సెక్టార్ క్రింద రైతులకు రుణాలు పంపిణీ చేయడం, హరిత విప్లవం వంటి అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు.

రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని, ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ చేసిందని, రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. గత పాలకులు రైతులకు అందించే డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ, మద్దతు ధర, బోనస్, వడ్డీ లేని రుణాలు, పంట నష్టపరిహారం వంటి అనేక సంక్షేమ పథకాలను రద్దు చేసి కేవలం అరకొర రైతు బంధు కార్యక్రమం నిర్వహించిందని, తమ ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు చేస్తూనే మిగిలిన సంక్షేమ కార్యక్రమాలను కూడా చేపట్టిందని అన్నారు.

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నామని, మన పథకాలను ఇతర రాష్ట్రాల పాలకులు పరిశీలిస్తున్నారని, రైతాంగం అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని రాజీవ్ గాంధీ సూచనల మేరకు ఉత్తమ పాలన సాగుతుందని అన్నారు.

రైతు భరోసా నిధులు జమ అయ్యాయని తెలంగాణ రైతాంగం చేసుకుంటున్న సంబరాలలో తాము భాగస్వామ్యం అవుతున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు తెలంగాణ రాష్ట్రంలో 21 వేల కోట్ల రూపాయల ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణ మాఫీ పూర్తి చేశామని మంత్రి గుర్తు చేశారు. పంట కాలానికి పెట్టుబడి సహాయం అందించాలనే లక్ష్యంతో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేశామని, దీనికి సహకరించిన ఆర్థిక శాఖ మంత్రివర్యులు డిప్యూటీ సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కూసుమంచి రైతు వేదిక నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి రైతు వేదిక లోని రైతులనుద్దేశించి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 3 లక్షల 53 వేల మంది రైతులకు 430 కోట్ల రైతు భరోసా నేటితో పూర్తయిందని, రైతుకు పెట్టుబడి సహాయం అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

రైతు భరోసా సహాయంతో పాటు వ్యవసాయం లాభసాటిగా జరగాలని అన్ని రకాల మద్దతు ప్రభుత్వం రైతులకు అందిస్తుందని, అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ఎక్కడైనా రైతులకు ఎటువంటి సమస్యలు వచ్చినా మండల అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకొని రావాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఖమ్మం జిల్లాలో వానాకాలం దాదాపు 6 లక్షల 7 వేల ఎకరాల పంట సాగు జరుగుతుందని, దీనికి అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టామని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, మండల వ్యవసాయ అధికారిణి అనురాధ, వ్యవసాయ విస్తరణ అధికారి సరిత, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే రైతు పక్షపాత పార్టీ



- నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఆదర్శప్రాయం
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు పక్షపాత పార్టీ అని, నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలు ఆదర్శనీయమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ స్పష్టం చేశారు. రైతు భరోసా నిధుల విడుదలకు కృతజ్ఞతగా రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, జిల్లా రైతు కన్వీనర్ నల్లమల వేంకటేశ్వరరావు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అద్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ,జిల్లా, నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు,కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహించనైనది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు మన రాష్ట్ర చరిత్రలో లిఖించదగ్గ రోజని ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని రాష్ట్రాలకు మోడల్ గా మన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని, రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులను విడుదల చేసి, ఇప్పటి వరకు 1కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత మన కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలనికోరారు.

అదేవిధంగా ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఏ ఐ సి సి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, శ్రీమతి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం చేసి,మిఠాయిలు పంచి సంబురాలు నిర్వహించనైనది.

ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఐ యన్ టి యు సి, మహిళా కాంగ్రెస్, సేవాదళ్, మైనారిటీ, ఎస్ సి సెల్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, కోటేరు నర్సిరెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వేంకటేశ్వరరావు, మాజి యంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య,నగర ఓబీసీ సెల్, ఐ యన్ టి యు సి, ఎస్ టి, మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్, దేవత్, శంకర్ నాయక్, షేక్ అబ్బాస్ భేగ్,కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, పి ఏ సి ఎస్ చైర్మన్ రావూరి సైదుబాబు,చామకూరి వెంకటనారాయణ,దుద్దుకూరి వేంకటేశ్వరరావు, మందడపు లక్ష్మి మనోహర్,కన్నం ప్రసన్నకృష్ణ, తాతా రఘురాం,వాంకుడోత్ దీపక్ నాయక్,విప్లవ కుమార్ పటేల్, గద్దం వెంకటయ్య,బీరెడ్డి రమేష్, యాసబోయిన శ్రీశైలం,బబ్బూరి నరేంద్ర, కాళంగి కనకరాజు, బోడా శ్రావణ్,జగదీశ్,జాకీర్ హుస్సేన్, యూసఫ్, పర్వత శ్రీనివాస్, కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, రజి భాయ్, జహీర్ భాయ్, వాసీం,మహమూద్, భూక్యా సురేష్ నాయక్,కందుల శ్రీనివాస్,కొలికపొంగు రమేష్, పాషా , గాదర్ బాబు, కలిమెల భద్రం,ఫరీద్ ఖాద్రి, కొత్తపల్లి పుష్ప, కొర్లపాటి అన్నపూర్ణ,దామా స్వరూప,ఊరుకొండ చంద్రిక,చల్లా ప్రతిభారెడ్డి, జ్యోతి, రమాదేవి, ఝాన్సీ, బలుసు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు

రెడ్ హ్యాండ్ గా పట్టుకున్న డి యం %డ% హెచ్ ఓ మరియు టాస్కోఫోర్స్ సిబ్బంది



**సి కె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం పంపింగ్ వెల్ రోడ్డు నందు అన్నవరపు అంజిరెడ్డి సన్నాఫ్ వెంకట నరసింహారెడ్డి 45 సంవత్సరాలు ప్రైవేట్ ఎలక్ట్రిషన్ తన ఇంట్లో అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ ఈరోజు జాయింట్ ఆపరేషన్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, డాక్టర్ కళావతి భాయ్, ప్రోగ్రాం ఆఫీసర్ ఎంహెచ్ఎన్ డాక్టర్ సైదులు, మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బంది తో కలిసి ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు అక్రమంగా స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నటువంటి నిందితుడు అన్నపురెడ్డి అంజిరెడ్డిని అతనితోపాటు అతని నిర్వహిస్తున్న స్కానింగ్ మిషన్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగింది. నిందితుడిని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో అప్పగించి కేసు నమోదు చేయడం జరిగింది. స్కానింగ్ మిషన్ దానికి సంబంధించిన పరికరాలని పంచినామా చేసి సీజ్ చేయటం జరిగింది. పిసి అండ్ పిఎన్డిటి యాక్ట్ 1994 చట్టం ప్రకారం నిందితుడికి పిసి పెయింట్ యాక్ట్ సెక్షన్ సిక్స్ చట్టరీత్యా లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరంగా పరిగణించి అలాగే సెక్షన్ 23 సెక్షన్ నిర్ధారణ చేస్తున్న సక్షన్ 23 ప్రకారం మూడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు 10 వేల రూపాయల వరకు ఫైన్ అలాగే సెక్షన్ 25 ప్రకారం అతడు స్కానింగ్ మిషన్ ని అనధికారికంగా పర్చేస్ చేసి ఇటువంటి అర్హత లేకుండా లింగ నిర్ధారణ పరీక్షలకు పూనుకోపటం వల్ల సెక్షన్ 25 ప్రకారం ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష లక్ష రూపాయలు అపరాధ రుసుము ఇది ఇచ్చే అవకాశం ఉంది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్ కళావతి భాయ్ మాట్లాడుతూ జిల్లాలో ఇలా అక్రమంగా స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నటువంటి నిందితులని వదిలే ప్రసక్తే లేదని, వారిని దోషులు చట్టం ముందు నిలబెట్టి కఠినమైన శిక్షలు వేయించే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ ఆపరే ఈ ఆపరేషన్ లో పాల్గొన్న ఏసిపి టాస్క్ ఫోర్స్ ఏసిపి రవి కి మరియు వారి సిబ్బందికి అలాగే త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్, మరియు సబ్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.



# రాహుల్ రాకతో మన్యానికి మహర్దశ

## నేను సైతం... మన్నెంలో 'రాహుల్ రేలా'

(భద్రాచలం ఐటీడీఏ పీవో గా బాధ్యతలు చేపట్టి జూన్ 25 తో సంవత్సరం పూర్తి కావస్తున్న సందర్భంగా పిఓ రాహుల్ పాలన సక్సెస్ స్టోరీ )



- అడవి బిడ్డలకు కొండంత అండ.
- గిరిజన ప్రగతికి కీలక అడుగులు.
- పదునైన ప్రణాళికలతో ఫలితాలు.
- ఏడాది పాలనలోనే యువ ఐఏఎస్ మార్క్.
- రాహుల్ రాకతో ఐటీడీఏ అభివృద్ధి ఉరకలు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), జూన్ 24,

ఆరడుగుల బుల్లెట్. అభివృద్ధిలో రాకెట్. అఖిల భారత విజ్ఞాన ఖని. తెలుగు కవి.అడవి బిడ్డలకు అండదండ.మన్యమంతా రేలా జెండా. ఆయనే యువ ఐఏఎస్ ఆఫీసర్ 'గిరిజన బాంధవుడు' బి.రాహుల్.సక్సెస్ కు కేరాఫ్. భద్రాచలం ఐటిడిఎ పిఓగా ఏడాది కాలంలోనే అద్భుతాలు సృష్టించి... మరో 'అల్లూరి'గా గిరిజనులకు అండగా నిలిచారు

## రాహుల్ రాకతో మన్యానికి మహర్దశ...

భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ గా యువ ఐఏఎస్ ఆఫీసర్ బి.రాహుల్ 2024 జూన్ 25న బాధ్యతలు చేపట్టారు. చూడటానికి వయస్సులో చిన్నవాడైన బహు మేధావి. ప్రతీ పని ప్రణాళికల తోనే ముందడుగు వేశారు.తత్ఫలితంగా సత్ఫలితాలు సాధించారు. మన్యానికి రాహుల్ రాక ఏజెన్సీకి మహర్దశ పట్టిందని చెప్పవచ్చు

## విద్యా ప్రగతికి విశేషంగా కృషి

గిరిజన ప్రగతి విద్యతోనే సాధ్యమవుతుందని విశ్వసించారు. అందుకే తన ఏడాది పాలనలో విద్య పైన ప్రధాన దృష్టి సాధించారు. విద్యాభివృద్ధికి కంకణ బద్ధులై అనేక విప్లవాత్మక విద్యా సంస్కరణలు తీసుకొచ్చారు. ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్, ప్రీ మెట్రిక్ హాస్టల్స్, జిపిఎస్ పాఠశాలలో ఇలా దాదాపు 348 విద్యాసంస్థల్లో చదువుతున్న దాదాపు 30,854 మంది బాలబాలికల విద్యా ప్రగతికి తనదైన శైలిలో పావులు కదిపారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో 32 గిరిజన గురుకుల విద్యాలయాలలో విద్యనభ్యసిస్తున్న దాదాపు 12,897 మంది విద్యార్థినీ, విద్యార్థుల అభ్యున్నతికి అహర్నిశల పాటుపడ్డారు. ప్రాథమిక దశలో సరైన పునాది పడితే అది ప్రగతికి దోహదపడుతుందని విశ్వసించిన పిఓ రాహుల్ ప్రాథమిక పాఠశాల స్థాయి విద్యార్థుల నైపుణ్యం పెంపుదలకు ఉద్దీపకం వర్క్ బుక్కులను అందుబాటులోకి తీసుకొచ్చారు. పిల్లల కు కష్టంగా ఉండే గణితము, ఆంగ్లం తదితర సబ్జెక్టులలో నిష్ణాతుల చేత వర్క్ బుక్కులను తయారు చేపించి గిరి బిడ్డలకు పటిష్టమైన విద్యను అందిస్తున్నారు. పిఓ చర్యలతో నేడు గిరి పిల్లలు వేదిక్ మాథ్స్ మరియు ఆంగ్ల భాష నైపుణ్యాన్ని పెంపొందించుకుంటున్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధనకు ప్రతి పాఠశాలకు ప్రత్యేక అధికారులను నియమించడంతో ఈ ఏడాది టెన్త్ ఫలితాల్లో దాదాపు 26 స్కూల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించటం గమనార్హం. టెన్త్ బాల బాలికలకు స్పెషల్ మెనూ, గ్రాఫ్, మ్యాప్ పాయింటింగ్, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, మెటల్ స్కేళ్ళు, ఎగ్జామ్ ఫ్యాడ్, జామెంట్రీ బాక్స్ తదితర అత్యవసరాలను అందించి టెన్త్ పిల్లలను ఎంతగానో ప్రోత్సహించారు. దీంతో సత్ఫలితాలు సాధించటం విశేషం. ఐటీడీఏ స్థాయిలో పదవ తరగతి బాల బాలికలకు ప్రతిభా ప్రోత్సాహక పరీక్ష 2025 నిర్వహించి ప్రత్యేక ప్రోత్సాహం అందించటం జరిగింది. తరచూ విద్యాసంస్థలను ఆకస్మిక తనిఖీ లు నిర్వహిస్తూ ఆయా విద్యా సంస్థల నిర్వాహకులను అలర్ట్ చేయడం జరిగింది. పాఠశాలల తనిఖీ సందర్భంలో స్వయంగా పిల్లలకు పాఠాలు బోధించి, తగు మెలకువలు చూపించి వారిని ప్రోత్సహించిన సందర్భాలు కోకొల్లలు. విద్య సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశారు. మరమ్మత్తుల పనులకు ఒక్కో విద్యాసంస్థకు రూ.40 వేల చొప్పున రూ. 6,22,030 నిధులను వెచ్చించి పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకున్నారు. గిరిజన పిల్లలు చదువులోనే కాకుండా ఆటపాటల్లో రాణించేలా పిఓ రాహుల్ తనదైన శైలిలో చర్యలు తీసుకున్నారు. విద్యా సంస్థల్లో క్రీడా స్థలాలను గుర్తించి పిల్లలకు క్రీడ తర్ఫీద్ ఇప్పించారు. రూ.25 లక్షలతో క్రీడా పరికరాలు కొనుగోలు చేసి విద్యాసంస్థల్లో అందుబాటులో ఉంచారు. ఉట్నూర్ నందు 2024-25 సంవత్సరం లో జరిగిన రాష్ట్రస్థాయి గిరిజన క్రీడా పోటీల్లో భద్రాచలం ఐటిడిఏ జోన్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను సాధించటం గమనార్హం. గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత విద్య పై అవగాహన పెంపొందించేందుకు కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాంను ప్రారంభించి అమలు చేశారు. ఈ ప్రోగ్రాం నచ్చిన గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ అన్ని గిరిజన విద్యా సంస్థల్లో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు చర్యలకు ఉపక్రమించటం పిఓ రాహుల్ సక్సెస్ విద్యాసంస్కరణలకు నిలువుటద్దంగా చెప్పవచ్చు. ఐఐటి, ఎన్ఐటి, ఎంబీబీఎస్, పోస్ట్ గ్రాడ్యుయేషన్, లా, పాలిటెక్నిక్ తదితర కోర్సుల్లో సీట్లు సాధించిన గిరిజన పిల్లలకు ఐటీడీఏ తరఫున ఆర్థిక సహకారం, లాప్టాప్ లు అందించి తగు ప్రోత్సాహం ఇవ్వటం జరిగింది. క్రీడల్లో మెరుగైన ప్రతిభ చాటిన వారికి కూడా ఆర్థిక సహకారం చేశారు.



## ఉపాధి అవకాశాల కల్పనకు ప్రత్యేక కృషి

గిరి బిడ్డలకు విద్య అవకాశాలకు పెద్ద పీట వేయటమే కాకుండా వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోసం పిఓ రాహుల్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలు సంపాదించి జీవనోపాధి పెంపొందించుకోవడాని కి గిరిజన యువతకు వివిధ ఉద్యోగ,ఉపాధి కోర్సులలో శిక్షణ అందించి వారికి తోడ్పడుతున్నారు. బి.టి.పి.ఎస్, ఐటిసి, జెన్కో ప్రతినిధులతో మాట్లాడి గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి చేశారు. డీఎస్సీ, నీట్, పోలీస్, ఎస్ఐ వివిధ గ్రూప్ పరీక్షలక లో నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ప్రత్యేక నిష్ణాతులచే కోచింగ్ ఇప్పిస్తున్నారు. భద్రాచలం పట్టణంలో గ్రంథాలయానికి 25 లక్షల రూపాయల ఖర్చుతో రీడింగ్ రూమ్ నిర్మాణం చేపట్టారు. నిరుద్యోగులకు గ్రంథాలయం ఎంతగానో సౌకర్యంగా మారింది. గిరిజన యువత శిక్షణ కేంద్రంలో కస్టమర్ రిలేషన్షిప్ మేనేజ్మెంట్ కోర్సులో 35 మంది యువతకు ఉచిత శిక్షణ అందించి 34 మందికి ప్రైవేట్ కంపెనీలో ఉపాధి కల్పించడం జరిగింది. ఐటీసీ ప్రదం ద్వారా భద్రాచలంలో పిటీషన్ కోర్సులో 87 మందికి, బూర్గంపహాడ్లో అసిస్టెంట్ ఎలక్ట్రిషన్ 169 మంది యువతకు ఉచిత శిక్షణ అందించి 194 మందికి ప్రైవేట్ కంపెనీలో ఉపాధి కల్పించడం జరిగింది. స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా 654 మంది యువతకు నాక్ మరియు ఆర్ సి టి ఖమ్మం ద్వారా శిక్షణ ఇప్పించారు.



## గిరిజనుల ఆరోగ్య పరిరక్షణకై

మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివాసముంటున్న గిరిజనుల ఆరోగ్య పరిరక్షణకు ఐటీడీఏ పీవో రాహుల్ ప్రత్యేక దృష్టి సారిస్తూ వస్తున్నారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రి మొదలుకొని ఏజెన్సీలో ఉన్న పీహెచ్సీలను క్రమం తప్పకుండా తనిఖీలు చేస్తూ వైద్యులు ఎప్పుడు ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆసుపత్రి ఆవరణలో పారిశుద్ధ్య మెరుగుదలకు చర్యలు చేపట్టారు.మందులు, వ్యాక్సిన్లు ఎప్పుడు అందుబాటులో ఉండే విధంగా కృషి చేశారు. పీహెచ్సీ ఆవరణలో గిరిజనులకు ఇబ్బందులు కలగ కుండా సిసి రోడ్లు, ఎమర్జెన్సీ ఇతర విభాగాల్లో ఆధునీకరణ పనులు,కొత్త పీహెచ్సీల నిర్మాణం, సిబ్బందిని సర్దుబాటు చేయడం, మారుమూల ప్రాంత పీహెచ్సీలకు అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు కు కృషి చేశారు.దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న గిరిజనులకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తూ, ప్రమాద బీమా పథకాలు అందించడానికి కృషి చేశారు. తల్లి ఆరోగ్యం పోషకాహార కార్యక్రమం, గర్భిణీ స్త్రీల నమోదు, ప్రసూతి సేవలు, అసంక్రమణ వ్యాధుల కార్యక్రమం, ఆలన, ఈ సంజీవని, తెలంగాణ డయాగ్నస్టిక్, జాతీయ క్షయ నివారణ, కుష్టు వ్యాధి నిర్మూలన తదితర ప్రభుత్వ కార్యక్రమాలను భద్రాచలం ఐటీడీఏ పరిధిలో విజయవంతంగా నిర్వహించడం లో తనవంతు పాత్ర పోషించారు

## గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం ద్వారా పలు అభివృద్ధి పనులు

గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం ద్వారా పిఓ పలు అభివృద్ధి పనులను నిర్వహించారు. గ్రామపంచాయతీ భవనముల పథకం కింద ఐటీడీఏ పరిధిలోని 1999 గ్రామపంచాయతీ భవనములు మంజూరు కాగా, రూ. 3980.00 లక్షలతో పనులు చేపట్టడం జరిగింది. ఇప్పటికే ఇందులో 53 పనులు పూర్తికాగా, మరో 51 పనులు ప్రారంభ దశలో ఉన్నాయి. మరో 95 పనులు పురోగతిలో ఉన్నవి. గిరిజన భవనముల పథకం కింద 7 గిరిజన భవనముల కు రూ. 760.00లక్షలు మంజూరు కాగా వీటిలో ఐదు పనులు పూర్తి కాగా మరో రెండు పనులు పురోగతిలో ఉన్నాయి. గురుకుల పాఠశాల భవనముల పథకముల కింద 12 గురుకుల పాఠశాల భవనములకు రూ. 5520.00 లక్షలు మంజూరైతే ఇందులో ఆరు పనులు పూర్తికాగా మరో ఐదు పనులు పురోగతిలో ఉన్నాయి. మరొకటి ప్రారంభ దశలో ఉంది. ఎస్ టి ఎస్ డి ఎఫ్ పథకం కింద 121 బీటీ రోడ్లు మంజూరు కాగా,రూ. 17849.00 లక్షలతో పనులు చేపట్టి 32 పనులు పూర్తి చేశారు. 56 పనులు పురోగతిలో ఉండగా 33 పనులు ప్రారంభ దశలో ఉన్నాయి. ఏ ఏ పీ సి పథకం కింద 20018 ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలకు మరమ్మత్తుల కోసం రూ. 495.70 లక్షలు మంజూరు గాక పనులు చేపట్టే ప్రారంభించడం జరిగింది. ఇందులో 218 పనులు పూర్తి చేశారు

## గిరిజన మహిళల ఆర్థిక ప్రగతికి చేయూత

ఎం.ఎస్.ఎం.ఈ యూనిట్ మహిళలు వారి యొక్క యూనిట్లు నడిపించుకోవడానికి రూ. 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించి వారు మార్కెటింగ్ సౌకర్యం చేసుకోవడానికి అవకాశాలను కల్పించారు. దేవస్థానం, గిరిజన మ్యూజియం, ఐటిడిఏ కార్యాలయంలో షాపులు ఏర్పాటు చేయించి జీవనోపాధికి చేయూతనిచ్చారు. ఆర్టీపి పథకం కింద నిరుద్యోగ గిరిజన యువకులకు వాహనాలు అందించారు. మహిళలు పురుషులతో ఏమాత్రం తీసుకోకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా పిఓ రాహుల్ ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వాటి అమలు దిశగా ప్రయత్నించారు

# ఫ్యామిలీ బ్యూటీ హార్ట్ బీట్ పెంచుతోందే!



యషికా ఆనంద్ ట్రెడిషనల్ లుక్‌లో అబ్బురపరిచింది





నేచురల్ బ్యూటీలను తెలుగు ఆడియన్స్ ఏ రేంజ్ లో ఆరాదిస్తున్నారో చెప్పాల్సిన పనిలేదు. అందులో నూ సౌత్ లో తమిళ్, కర్నాటక, కేరళ నుంచి ఏ భామ లాంచ్ అయినా వాళ్లను ఆదరించడంలో ఎంతో చొరవ చూపిస్తున్నారు. ఒకప్పుడు ముంబై బ్యూటీలపై చూపించే అభిమానమంతా ఒక్కసారిగా సౌత్ భామ లపై మళ్లడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో సౌత్ భామల పోటీని ఉత్తరాది భామలు తట్టుకోలేకపోతున్నారు.ఓటీటీ సీరిస్ లనుంచి లాంచ్ అయ్యే సౌత్ భామలకు అంతే ఆదరణ దక్కుతుంది. తాజాగా 'టూరిస్ట్ ఫ్యామిలీ' లో నటించిన యోగలక్ష్మి అంతే ప్రేమను పొందుతుంది. ఓటీటీలో డబ్బింగ్ వెర్షన్ రిలీజ్ అయింది. ఈ సినిమాలో యోగక్ష్మీ పాత్ర చిన్నదే అయినా కనిపించినంత సేపు అందంతో ఆకట్టుకుంది. నేచురల్ అందంతా అలరించింది. మంచి పెర్ఫార్మర్ అనిపించింది.అమ్మడి నటనకు కుర్రాళ్లంతా ఫిదా అవుతున్నారు. దీంతో ఎవరీ బ్యూటీ అంటూ ఇంటర్నెట్ సెర్చ్ చే యడం మొదలు పెట్టారు. పెద్దగా సమాచారం దొరకలేదు గానీ ఈసినిమా కంటే ముందే 'హార్ట్ బీట్', 'సింగప్నే' అనే వెబ్ సిరీస్ ల్లో నటించింది. ఈ రెండు సిరీస్ లు పెద్దగా ఆడలేదు. ఈ మధ్యనే యూట్యూబ్ లో రిలీజ్ అయిన 'మ్యాచ్ ఫిక్సింగ్' అనే షార్ట్ పిల్మ్ లో నటించింది.అంతకు మించి ఈ బ్యూటీకి సంబంధించిన సమాచారం లేదు. కానీ నటిగా మంచి ఫ్యూచర్ కనిపిస్తుంది. అమ్మడి ట్యాలెంట్ ను గుర్తించి చాలామంది అవకాశం ఇచ్చే ఛాన్స్ ఉంది. ఇన్ స్టాలో మాత్రం కొన్ని ఫోటోలు..వీడియోలు వైరల్ అవుతున్నాయి.



చిత్రాంగద సింగ్ యొక్క అద్భుతమైన Instagram ఫోటోలు ఉత్సాహాన్ని

## ఏ మాయ చేసావె... సైలెంట్‌గా రావాల్సిందేనా?



అక్కినేని ఫ్యామిలీ నుంచి హీరోగా ఎంట్రీ ఇచ్చిన నాగ చైతన్యకు మొదటి హిట్‌గా ఏమాయ చేసావె నిలుస్తుంది. ఆ సినిమాకు మంచి స్పందన దక్కింది. నాగ చైతన్యతో పాటు సమంతను టాలీవుడ్‌లో స్టార్‌లుగా నిలపడంలో ఆ సినిమా కీలక పాత్ర పోషించింది. బాక్సాఫీస్ వద్ద ఆ సినిమా డీసెంట్ వసూళ్లు రాబట్టింది. ఈ మధ్య కాలంలో కల్ట్ హిట్ సినిమాలు, ఫ్లాప్ సినిమాలు సైతం రీ రిలీజ్ అవుతున్న నేపథ్యంలో ఈ సినిమాను కూడా రీ రిలీజ్ చేయాలని నిర్ణయించారు. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఈ సినిమాను తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేసేందుకు రెడీ అవుతుందని వార్తలు వచ్చాయి. ఆ విషయం పక్కన పెడితే సినిమా ప్రమోషన్ పరిస్థితి ఏంటి అనే చర్చ మొదలు అయింది. ఈ సినిమా ప్రమోషన్ కి నాగ చైతన్య, సమంత హాజరు కావడం లేదు.నాగ చైతన్య, సమంత విడాకులు తీసుకున్న విషయం తెల్సిందే. ఇద్దరూ ప్రస్తుతం తమ పర్సనల్ లైఫ్‌లో సంతోషంగా ఉన్నారు. నాగ చైతన్య ఇప్పటికే శోభిత ను వివాహం చేసుకున్నాడు. ఆమెతో కొత్త జీవితంను ఎంజాయ్ చేస్తున్నాడు. వారిద్దరూ కలిసి త్వరలోనే సినిమాలో నటిస్తారనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయం గురించి పక్కన పెడితే సమంత సైతం కొత్త జీవితం ను మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయంటూ ప్రచారం జరుగుతోంది. ఇప్పటి వరకు అందుకు సంబంధించిన క్లారిటీ మాత్రం సమంత ఇవ్వలేదు. నాగ చైతన్య రెండో పెళ్లి చేసుకున్న కారణంగా, సమంత సైతం రెండో పెళ్లి చేసుకుంటే బాగుంటుంది అంటూ చాలా మంది కామెంట్ చేస్తున్నారు.ఒక వైపు ఈ రచ్చ జరుగుతున్న సమయంలో వీరిద్దరు కలిసి 'ఏ మాయ చేసావె' సినిమా ప్రమోషన్‌కి హాజరు కావడం అనేది కచ్చితంగా అసాధ్యం. ఇటీవల సమంత ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తాను ఏ మాయ చేసావె సినిమా ప్రమోషన్‌కి హాజరు కాబోనను అంది. తాను ఏ సినిమా ప్రమోషన్ కోసం వెళ్లడం లేదని కూడా క్లారిటీ ఇచ్చింది. ఇక నాగ చైతన్య ప్రస్తుతం కొత్త సినిమా కోసం రెడీ అవుతున్నాడు. అంతే కాకుండా శోభిత ను వివాహం చేసుకున్న తర్వాత ఏ మాయ చేసావె సినిమా కి ప్రమోషన్‌కి వెళ్తే తప్పుడు మెసేజ్ వెళ్తుందనే ఉద్దేశంతో దూరంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. కనుక వీరిద్దరూ సినిమా ప్రమోషన్‌కి దూరంగా ఉండబోతున్నారు.హీరో, హీరోయిన్ ప్రమోషన్ లేకుండా సినిమాను రీ రిలీజ్ చేయడం ద్వారా ఏ మేరకు ఫలితం ఉంటుంది అనేది చూడాలి. సాధారణంగా స్టార్ హీరోల సినిమాల రీ రిలీజ్‌కి పెద్దగా ప్రమోషన్ అక్కర్లేదు. కానీ ఏ మాయ చేసావె లాంటి

మిడ్ రేంజ్ సినిమాలకు కచ్చితంగా ప్రమోషన్ అవసరం. కానీ ఈ సినిమాకు వారిద్దరు ప్రమోషన్ కి హాజరు కావడం లేదు. ఇతర యూనిట్ సభ్యులు కూడా ఈ సినిమా ప్రమోషన్‌కి హాజరు అయ్యే పరిస్థితి లేదు. అందుకే సైలెంట్‌గా ఈ సినిమా రీ రిలీజ్ కావాల్సిందే అని, పెద్దగా హడావుడి లేకుండానే సినిమా విడుదల చేయబోతున్నారని తెలుస్తోంది. ఏ మాయ చేసావె సినిమాకు యూత్‌లో మంచి క్రేజ్ ఉంది.ఆ క్రేజ్‌తో ఈ సినిమా జనాల్లోకి వెళ్లాల్సి ఉంది. పెద్దగా పోటీ లేని సమయంలో రాబోతున్న ఈ సినిమాకు కచ్చితంగా మంచి వసూళ్లు దక్కే అవకాశాలు ఉన్నాయి. జులై 18న ఈ సినిమా రీ రిలీజ్ కాబోతుంది. ఈ సినిమా వచ్చిన వారం రోజుల తర్వాత పవన్ కళ్యాణ్ వీరమల్లు సినిమా విడుదల కాబోతుంది. ఇక ఈ సినిమా రీ రిలీజ్‌కి ముందు వారం అనుష్క నటించిన ఘాటీ విడుదల కాబోతుంది.